ఈనాడు కృష్ణా

ఆదివారం 31 డిసెంబరు 2017 | 20 పేజీలు

బందరు నగరమాయేనా?

అతి ప్రాచీన పురపాలక సంఘం.. జిల్లా కేంద్రం మచిలీపట్నం. చారిత్రక ప్రాధాన్యం ఉన్న పట్టణానికి కార్పొరేషన్ హోదా దక్కే పరిస్థితి వచ్చినా బాలారిష్టాలు వీడలేదు. రెండేళ్ల క్రితమే ప్రభుత్వం కార్పొరేషన్ హోదా కల్పించినా పరిపాలనా పరమైన అభ్యంతరాలు అడ్డంకిగా మారాయి. ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం మరో ఏడాదిన్నరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇక కార్పొరేషన్ హంగులకు మార్గం సుగమం కానుంది.





చరిత్రాత్మకమైన కోనేరుసెంటరు కూడలి

న్యూస్‌టుడే,గొడుగుపేట (మచిలీపట్నం)

మచిలీపట్నం స్వాతంత్ర్యం రాకముందు నుంచే వాణిజ్యపరంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. 1886లో పురపాలక సంఘంగా ఏర్పడింది. ఇప్పటికీ అభివృద్ధిలో అంతంత మాత్రంగానే ఉంది. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉండటం, నౌకా వాణిజ్య రంగానికి అనువైన ప్రాంతం కావడంతో ప్రభుత్వం పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. దీన్ని నగరపాలక సంస్థగా వర్గోన్నతి కల్పిస్తూ 2015 సెప్టెంబరులో జీవో జారీ చేసింది. పాలకవర్గం ఏర్పడి మూడున్నరేళ్లు కావడం, ఎన్నికల సమయం కూడా దగ్గర పడుతుండటంతో మళ్లీ నగరపాలకసంస్థ అంశం చర్చనీయాంశంగా మారింది.

పెడన పురపాలక సంఘం

వార్డులు	: 23
జనాభా	: 30 వేలు

మచిలీపట్నంలోని 42 వార్డుల పరిధిలో 1.80 లక్షల జనాభా నివసిస్తున్నారు. దీన్ని నగరపాలకసంస్థగా చేస్తూ జీవో జారీ చేసిన వారంరోజుల్లో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసి పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వారం రోజులు గడువు ఉన్నా జీవో వచ్చిన మరుసటి రోజే కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసి పంపించింది. అప్పుడే అందరూ బందరు కార్పొరేషన్ అయిపోయిందని భావించారు. నగరపాలకసంస్థ కావాలంటే 3 లక్షలకుపైగా జనాభా ఉండాలి. దానికి పక్కనున్న గ్రామాలను కూడా విలీనం చేయాల్సి ఉంది. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలను రద్దు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ చేయకుండా ఉంటే న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాలకవర్గాలు కూడా తమకు పాలించే సమయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేవు. ఒక వేళ రద్దు చేసినా వీరందరి నుంచి (మిగతా 2వ పేజీలో)

మచిలీపట్నం

- వార్డులు: 42
- జనాభా: 1.80 లక్షలు
- కార్పొరేషన్‌గా వర్గోన్నతి కల్పిస్తూ జీవో జారీచేసిన తేదీ: 2015 సెప్టెంబరు 29
- మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం:సెప్టెంబరు 30

పలు గ్రామాల విలీనం?

మచిలీపట్నం నగరపాలక సంస్థ అయితే ఉన్న వార్డులకు అనుగుణంగా 30 డివిజన్‌లు ఏర్పడతాయి. అర్హతకు కావాల్సిన జనాభా ఉండదు. అందుకే పక్కనున్న గ్రామాలను కూడా విలీనం చేయాలని పాలకులు యోచిస్తున్నారు. 'ముడ' (మచిలీపట్నం పట్టణ అభివృద్ధి సంస్థ) కార్యకలాపాలను వేగవంతం చేయడంతోపాటు మార్చిలో పోర్టు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నామని చెబుతున్న పాలకులు నగరపాలకసంస్థ అంశంపైనా దృష్టి సారిస్తున్నారు. దీనిలో భాగంగా బందరును ఆనుకొని ఉన్న మండల పరిధిలోని సుల్తానగరం, అరిశేపల్లి, గరాలదిబ్బ, పోతేపల్లి, మేకవానిపాలెం లాంటి పలు ప్రాంతాలను విలీనం చేసే దిశగా గతంలో ప్రతిపాదనలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే మెగా టౌన్‌షిప్ పట్నానికి ఆనుకున్న గ్రామాల్లోనే వస్తుందని ఇటీవల మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు ప్రకటించారు. ఇలా విస్తరిస్తే మొత్తం రూపు రేఖలే మారిపోతాయి. ఇప్పటికే ఆయా గ్రామాల్లో రియల్ వెంచర్లు కూడా పెరిగి ముందున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నాయి. పలు రకాల అభివృద్ధి పనులతో గ్రామాలు పట్టణ రూపు సంతరించుకోనున్నాయి.



రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతి 5లో

కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణరావు

గొడుగుపేట(మచిలీపట్నం),న్యూస్‌టుడే: కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన న్యాయమూర్తుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012కు ముందున్న కేసులను త్వరితగతిన పరిష్కరించేలా అందరూ కృషి చేయాలని చెప్పారు. న్యాయశాఖాపరంగా చేపట్టాల్సిన అంశాలపై ఆయన న్యాయమూర్తులతో సమీక్షించారు. జిల్లాలో కోర్టుల పరిధిలోని పెండింగ్ కేసులు వాటి పరిష్కారంపై ఆరా తీసి మెరుగుపరుచుకోవాలని చెప్పారు. విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి రవీంద్రబాబు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఉన్న కోర్టుల పరిధిలోని న్యాయమూర్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణరావు

పుస్తక పండగ వచ్చింది

ఈనాడు – విజయవాడ

విజయవాడలో ఏటా జనవరి నెలలో రెండు పండగలు ఉంటాయి. ఒకటి సంక్రాంతి అయితే.. అంతకంటే ముందొచ్చే మొదటి పండగ విజయవాడ పుస్తక మహోత్సవం. గత 28 ఏళ్లుగా నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్న పుస్తక మహోత్సవంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి ప్రచురణకర్తలు, నిర్వాహకులు పాల్గొంటున్నారు. ఈసారి 29వ విజయవాడ పుస్తక మహోత్సవం(వీబీఎఫ్)లో 300 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఏటా మాదిరిగానే ఈసారి కూడా నగరంలోని స్వరాజ్య మైదానం(పీడబ్ల్యూడీ గ్రౌండ్స్)లో ప్రదర్శన కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 1న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పుస్తక మహోత్సవంపై సదస్సు జరుగుతుంది. దీనిలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. గత ఏడాది 389 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈసారి.. గేటుకు ఎదురుగా ఉన్న ఇరుకైన ప్రాంతంలో స్టాళ్లను ఏర్పాటు చేయకుండా విశాలంగా ఉంచారు. వచ్చే సందర్శకులు సులభంగా అన్ని స్టాళ్లకూ వెళ్లాలనే ఉద్దేశంతో ఈసారి 300 స్టాళ్లకు కుదించారు. ఒకే రకమైన పుస్తకాలను విక్రయించే దుకాణాలను ఈసారి తగ్గించేశారు. పబ్లిషర్స్‌కు ప్రధానంగా అవకాశమిచ్చి, విక్రయదారులకు ఒకే రకమైనవి విక్రయించే వారిని తగ్గించారు. జనవరి ఒకటో తేదీ నుంచి



11వ తేదీ వరకూ పుస్తక ప్రదర్శన కొనసాగుతుంది. ఈసారి కూడా పుస్తక ప్రియులు కోరుకునే అన్ని రకాల పుస్తకాలూ అందుబాటులో ఉంటాయని, గతంలో కంటే మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వీబీఎఫ్ మీడియా కన్వీనర్ బాబ్జి వెల్లడించారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి ఏటా ఒక్కో ప్రముఖుడి పేరును పెడుతుంటారు. ఈ ఏడాది సైతం పుస్తక మహోత్సవ ప్రాంగణానికి మహాలక్ష్మీ బుక్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత దివంగత యు.ఎన్.యోగి పేరును పెట్టారు. చిత్తజల్లు వరహాలరావు(సీవీ) పేరును సాహిత్య వేదికకు పెట్టారు. సీవీ సాహిత్య వేదికపై పుస్తక ఆవిష్కరణలు, ప్రసంగాలు ఉంటాయి. ప్రదర్శన జరిగే 11 రోజులూ మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకూ ప్రముఖ రచయితలతో సమావేశాలు ఉంటాయి. ప్రముఖ తెలుగు రచయితలు ఒక్కోరోజు ఏడెనిమిది మంది చొప్పున పుస్తక మహోత్సవం సాహితీ కార్యక్రమంలో పాల్గొంటారు. 4వ తేదీన పుస్తక పఠనంపై ప్రజలకు ఆసక్తిని పెంచేందుకు వాక్ ఫర్ బుక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం అధ్యక్షుడు వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు మనోహర్‌నాయుడు, కార్యదర్శి కె.లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి కె.రవి, సంఘం మాజీ అధ్యక్షులు, మీడియా కన్వీనర్ బాబ్జి, వీబీఎఫ్ ఇతర కార్యవర్గం నేతృత్వంలో పుస్తక మహోత్సవం జరుగుతుంది.

ఈనాడు క్లాసిఫైడ్స్ 12, 13, 14 &16,17 పేజీలలో

ఓటమి విజయానికి తొలి మెట్టు

జిల్లా జూనియర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఓటమి విజయానికి తొలి మెట్టని ఇంటర్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి సి.శివసత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ జూనియర్ కళాశాలల బాలబాలికల అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహ పడాల్సిన పనిలేదని, నిరంతర సాధనతో విజయం సాధించవచ్చన్నారు. వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ పర్వతనేని ప్రభాస్ మాట్లాడుతూ అకుంఠిత దీక్ష, క్రమశిక్షణ, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించవచ్చన్నారు. అంతర్జాతీయ అథ్లెట్, జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలకు చెందిన డి.జ్యోతికశ్రీని, శాయ్ కోచ్ డీఎన్‌వీవినాయక్‌ప్రసాద్‌ను అతిథులు సత్కరించారు. పీబీసిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ మండవ సాంబశివరావు, జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సీహెచ్‌శేషుబాబు, కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎం.సంజీవరెడ్డి పర్యవేక్షించారు.


200 మీటర్ల బాలికల పరుగులో పోటీపడుతున్న అథ్లెట్లు

తొలి రోజు ఫలితాలు

బాలుర విభాగం: 100 మీటర్ల పరుగులో బి.తేజ (పీబీ సిద్ధార్థ కళాశాల), ఎస్‌కేరియాజ్ (డాక్టర్ జాకీర్ హుస్సేన్), టి.దుర్గా గణేష్ (పీబీ సిద్ధార్థ), 400 మీటర్ల పరుగులో పి.యశ్వంత్ కల్యాణ్‌కుమార్ (పీబీసిద్ధార్థ), బి.నవీన్‌బాబు (డాక్టర్ జాకీర్ హుస్సేన్), ఐ.శశికుమార్ (ఏజీ అండ్ ఎస్‌జీ కళాశాల, ఉయ్యూరు), 800 మీటర్ల పరుగులో ఐ.శశికుమార్ (ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ), పి.యశ్వంత్ కల్యాణ్ కుమార్ (పీబీసిద్ధార్థ), వి.తేజారామ్ (పీబీసిద్ధార్థ), లాంగ్ జంప్‌లో ఎన్.బోసుబాబు (డాక్టర్ జాకీర్ హుస్సేన్), టి.లక్ష్మణరాజు (ఎస్వీఎల్ క్రాంతి, అవనిగడ్డ), బి.హేమంత్ (మడోన్న బధిరుల కళాశాల), షాట్‌పుట్‌లో వి.లోకేష్ (ఎస్సార్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల), పి.పవన్‌కుమార్ (డీఏఆర్ కళాశాల, నూజివీడు), పి.సంకీర్త్ (డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల, ఇబ్రహీంపట్నం)లు వరుసగా ఒక్కో అంశంలో తొలి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు.

బాలికల విభాగం: 100 మీటర్ల పరుగులో డి.జ్యోతికశ్రీ, జీఎన్‌వీఎస్‌ఎస్ మౌనిక (ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల), బి.లహరి (శారదా కళాశాల), 400 మీటర్ల పరుగులో డి.జ్యోతికశ్రీ (సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల), బి.లహరి (శారద కళాశాల), ఆర్.అలేఖ్య (సిద్ధార్థ మహిళా కళాశాల), 800 మీటర్ల పరుగులో ఆర్.అలేఖ్య (సిద్ధార్థ మహిళా కళాశాల), ఎం.నాగ నీరజ (లేడీ ఆంప్తిలిన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మచిలీపట్నం), యు.రూప (సిద్ధార్థ మహిళా కళాశాల), లాంగ్ జంప్‌లో ఎం.అనూష, పి.లోకేశ్వరమ్మ (సిద్ధార్థ మహిళా కళాశాల), కె.మానస (మడోన్న బదిరుల కళాశాల), షాట్‌పుట్‌లో ఎన్‌ఎన్‌బీ అపూర్వ, వి.సుష్మ (సిద్ధార్థ మహిళా కళాశాల), ఎస్.శ్రీవల్లిక (ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల, ఉయ్యూరు)లు తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

విజయవాడలో బాలిక మృతి వివాదం

- చనిపోయిందంటూ శుక్రవారం ధ్రువీకరించిన వైద్యులు
- అంత్యక్రియల సమయంలో కదిలిందంటున్న బంధువులు

ఈనాడు, అమరావతి - అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ఓ బాలిక చనిపోయిన సంఘటన వివాదానికి దారితీసింది. చనిపోయిందంటూ వైద్యులు శుక్రవారం ధ్రువీకరించారు. బంధువులు తీసుకెళ్లిపోయి ఇంటి ఎదుట టెంట్ వేసి బాలిక మృతదేహాన్ని రాత్రంతా ఉంచారు. మరుసటి రోజు మధ్యాహ్నం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా.. బాలికలో కదలికలు కనిపించాయంటూ వైద్యురాలిని తీసుకొచ్చి చూపించారు. బాలిక బతికే ఉందంటూ ఆమె నిర్ధరించింది. హుటాహుటిన సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి ఆటోలో తీసుకెళ్లగా బాలికకు వైద్యం అందించేందుకు నిరాకరించారు. మరో ఆసుపత్రిలోనూ ఇదే పరిస్థితి. ఆటోలో బాలికతో బంధువులు ప్రైవేటు ఆసుపత్రుల ఎదుట పడిగాపులు పడ్డారు. చివరికి మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా.. వైద్యులు పరీక్షించి చనిపోయిందని తేల్చి చెప్పారు. న్యూరాజరాజేశ్వరిపేట జి+3 అపార్ట్‌మెంట్ల వద్ద నివసించే పోతిన శ్రీను, మంగలకు ఏడుగురు సంతానం. వృత్తిరీత్యా చెత్త ఏరుకుని జీవనం సాగించే ఈ దంపతుల మధ్య గొడవలు రావడంతో నాలుగు నెలల క్రితం శ్రీను ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగ తన పిల్లలతో కలిసి ఉంటోంది. ఈనెల 25న మంగ మూడో కుమార్తె సాయిదుర్గ(13) ఒక్కసారిగా కళ్లు తిరిగి పడిపోయింది. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా మెదడుకు సంబంధించిన వ్యాధి ముదిరిపోవడంతో అపస్మారకస్థితిలోనికి వెళ్లిపోయిందని వైద్యులు తెలిపారు. అప్పటినుంచి ఆసుపత్రిలో చికిత్స అందించారు. రెండు రోజుల కిందట బాలిక పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్‌పై పెట్టారు. 29న అర్ధరాత్రి బాలిక చనిపోయిందంటూ వైద్యులు స్పష్టం చేశారు. మరణ ధ్రువీకరణ పత్రం కూడా జారీ చేశారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లిపోయారు. మరుసటి రోజు అంత్యక్రియల కోసం స్నానం చేయించే సమయంలో బాలికలో కదలికలు కనిపించడంతో.. స్థానికంగా ఉండే ఓ వైద్యురాలిని తీసుకొచ్చి చూపించారు. బాలిక బతికే ఉందంటూ ఆమె చెప్పడంతో.. బంధువులు ఆందోళనతో బాలికను ఆటోలో తీసుకుని ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లారు. వారు వైద్యం అందించేందుకు నిరాకరించడంతో చివరికి ప్రభుత్వ ఆసుపత్రికి రాత్రి సమయంలో తీసుకొచ్చారు. బాలికను ఆసుపత్రిలో చేర్చుకుని, పరిశీలించిన వైద్యులు చనిపోయిందని రెండోసారి ధ్రువీకరించారు. శుక్రవారం చనిపోయిందని చెప్పిన తర్వాత ఇంటికి తీసుకెళ్లాక శనివారం ఉదయం గుండె కొట్టుకోవడం తాము గుర్తించామని బాలిక తల్లి మంగ, పెద్దమ్మలు కారంపూడి లక్ష్మి, వెంకటరమణమ్మ వాపోయారు. వైద్యుల తప్పుడు నిర్ణయంతో బాలిక ప్రాణం పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్కాగా నాలుగైదు పరీక్షలు చేసిన తర్వాతే వంద శాతం చనిపోయిందని నిర్ధరించామని విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ చక్రధరరావు వివరణ ఇచ్చారు. బాలిక మృతి విషయంలో ఏం జరిగిందనేది దర్యాప్తు చేసేందుకు డీఎంఈని విచారణాధికారిగా నియమించినట్టు మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడించారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని డీఎంఈని ఆదేశించారు.


సాయిదుర్గ (పాతచిత్రం)

చారిత్రక గోపురాన్ని పరిరక్షించాలి


గోపురం వద్ద కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి కోటకు సమీపంలో రెడ్డివారి పల్లె గ్రామంలోని పొలాల్లో శిథిలావస్థకు చేరిన చారిత్రక గోపురాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని పురావస్తు పరిశోధకుడు, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. వారసత్వ కట్టడాలు పరిరక్షణలో భాగంగా ఆయన జీవీ రమణ, డాక్టర్ పి.సుబ్రమణ్యం తదితరులతో కలిసి తిరుపతి పరిసరాల్లో పర్యటించారు. చంద్రగిరి కోటకు వెనుకవైపున గల రెడ్డివారిపల్లె పొలాల్లో చుట్టూ చెట్లు, పొదలతో కమ్ముకున్న ఒక గోపురం, యజ్ఞశాల, ఆలయ పునాదులు శిథిలావస్థకు చేరడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల మొదటి ప్రాకారంలోని భాండాగారపు బయట గోడమీద ఉన్న శాసనంపై సిద్ధన్‌కుట్టై అనే గ్రామ వివరాలు ఉన్నాయని, అదే నేటి రెడ్డివారి పల్లె అని తెలిపారు. సమీపంలో ఉన్న కొట్టాల గ్రామం (రైల్వేస్టేషన్) నాటి కొట్టాల స్థలమని, ఆలయ శిథిలాలున్న స్థలాన్ని యజ్ఞశాల అని పిలిచే వారని.. తితిదే చరిత్ర పై పరిశోధన చేసిన గోపీకృష్ణ వివరించారు. 584 సంవత్సరాల చరిత్ర గల గోపురాన్ని పరిరక్షించడానికి రాష్ట్ర పురావస్తు శాఖ చర్యలు చేపట్టాలని, తితిదే దీనిని దత్తత తీసుకుని జీర్ణోద్ధరణ చేయాలని శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ముస్లిం మైనార్టీలకు ఉపకారవేతనాలు, ఉచిత శిక్షణ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పదోతరగతి ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ(హైదరాబాద్), ముస్లిం అభివృద్ధి కమిటీ సహకారంతో ఐఐటీ, నీట్‌కు ఉచిత శిక్షణ, ఉపకార వేతనాలకు జనవరి 14న లబ్బీపేటలోని దర్స్‌ఘా ఇస్లామీ హైస్కూలులో అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు ఎండీఎస్ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తులు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శనివారం పరీక్షకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. అబ్దుల్ రహీం, మన్సూర్ అహ్మద్, ముఖ్తార్ ఆలీ, షరీఫ్, వలీ, సుభాని, మన్ను తదితరులు పాల్గొన్నారు.

బందరు నగరమాయేనా?

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటన్నింటిని గుర్తించి ప్రభుత్వం ఎన్నికల వరకు ఆగాలని నిర్ణయించింది. మచిలీపట్నం నగరపాలక సంస్థగా పూర్తిస్థాయిలో ఆవిర్భవిస్తే ప్రస్తుతం ఉన్న వార్డులు ఉండవు. వీటి పరిధిలోని డివిజన్‌లు వస్తాయి. డివిజన్‌లు ఏర్పాటు చేయాలంటే ఒక్కోదానికి దాదాపు 6 వేల మంది జనాభా ఉండాలి.

పెడన పురపాలక సంఘం కనుమరుగేనా?

మచిలీపట్నం నగరపాలక సంస్థలో పెడన పురపాలక సంఘం విలీనం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికి అనుగుణంగానే జీవో జారీ చేసిన సమయంలో చర్యలు చేపట్టారు. పెడన పురపాలక సంఘ అధికారులే ఆ సమయంలో ఈ విషయాన్ని చెప్పారు. 1985లో పెడన పంచాయతీ కాస్తా నగరపాలకసంస్థగా రూపొందింది. 30 వేల జనాభాతో పెడన విస్తరించి ఉంది. గతంలో పెడన మండలం మల్లేశ్వర నియోజకవర్గంలో ఉంటే పట్నం మాత్రం బందరు నియోజకవర్గంలోనే ఉండేది. నియోజకవర్గాల పునర్విభజన తరువాత మల్లేశ్వరం కాస్తా పెడన నియోజకవర్గం అయ్యింది. మచిలీపట్నం నగరపాలకసంస్థకు పూర్తిస్థాయి రూపురేఖలు రావాలంటే పట్నం నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు అన్నీ కలిపితే బాగుంటుందని భావించి నగరపాలకసంస్థలో కలిపేయాలని గతంలోనే ఆలోచించారు. ❖ జిల్లాకేంద్రానికి పక్కనే గూడూరును కూడా నగరపాలసంస్థలో విలీనం చేసే యోచన చేశారు. పది కిలోమీటర్లలోపు గూడూరు మండలంలోని కప్పలదొడ్డి, పోసినవారిపాలెం, ఆకులమన్నాడు, కోకనారాయణపాలెం, నారికేడలపాలెం గ్రామాలను కూడా కలిపేస్తారన్న ప్రచారం జరుగుతోంది.



రాష్ట్రానికే తలమానికం



మచిలీపట్నాన్ని రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగానే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం. నగరం ఎప్పుడవుతుందో కాదు. ఎప్పుడో అయిపోయింది. కొన్ని సాంకేతిక కారణాలు, న్యాయపరమైన సమస్యలు ఎదురవుతాయని భావించి పాలకవర్గాల రద్దు వరకు గడువు పొడిగించారంతే. ప్రస్తుత పాలకవర్గాలు రద్దు అయిన వెంటనే నగరపాలకసంస్థ పనులు ప్రారంభమవుతాయి. అలా తీర్చిదిద్దడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.

– కొల్లు రవీంద్ర, మంత్రి

ప్రజల సహకారంతో



ప్రజలందరి సహకారంతో బందరు పోర్టు నిర్మిస్తాం. దీంతోపాటు త్వరలోనే మచిలీపట్నం కార్పొరేషన్ కూడా అవుతుంది. నగరపాలకసంస్థ కావడానికి చేపట్టాల్సిన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. దానికి తగ్గ ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. ఏయే గ్రామాలు విలీనం అవుతాయి, తదితర విషయాలన్నీ ప్రజలకు ముందుగానే తెలియజేస్తాం. బందరు రూపురేఖలు మారిపోయి పెద్ద నగరాల్లో ఒకటిగా ఉంటుంది.

– కొనకళ్ల నారాయణ, ఎంపీ కొనకళ్ల నారాయణ

కార్పొరేషన్‌లోనే ఎన్నికలు



బందరును కార్పొరేషన్ చేస్తూ ప్రభుత్వం ఎప్పుడో జీవో జారీ చేసింది. పాలకవర్గాలు రద్దు చేయాల్సి రావడంతోపాటు వివిధ సమస్యలు న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ఉండాలన్న లక్ష్యంతోనే కొంత జాప్యం జరిగింది. ప్రస్తుత పాలకవర్గాలు రద్దు అయిన వెంటనే కార్పొరేషన్ పనులు ప్రారంభం అవుతాయి. ఈ విషయం జీవోలోనే ఉంది. మళ్లీ ఎన్నికలు కార్పొరేషన్‌లోనే జరుగుతాయి.

– బచ్చుల అర్జునుడు, ఎమ్మెల్సీ

తీరని భూచింత

★ సమస్యల పరిష్కారానికి రైతన్నల ఎదురుచూపులు

★ చొరవ తీసుకోని రెవెన్యూ యంత్రాంగం

విస్సన్నపేటకు చెందిన స్వాతికి కొండపర్వ గ్రామంలోని సర్వే నెంబరు 60/1లో ఆమె తల్లి కొనకాల నాగమల్లేశ్వరి నుంచి సంక్రమించిన ఎ.1.70 సెంట్ల భూమి ఉంది. ఇది ఆక్రమణలకు గురవటంతో తన భూమిని కొలిచి అప్పగించాలని ఏడాది క్రితం రెవెన్యూ అధికారులను సంప్రదించింది. నేటి వరకు ఆమెకు న్యాయం జరగలేదు. అధికారులను ఎన్ని సార్లు అడిగినా, ఆక్రమణదారులకు నోటీసులు పంపామని, వారు వస్తే పరిష్కరిస్తామనే సమాధానమే లభిస్తోందని ఆమె వాపోయారు.

తాతకుంట్లకు చెందిన మంచిన సురేష్‌కు సర్వే నెంబరు 133/2లో ఎ.2.40 సెంట్ల భూమి ఉంది. దీనిపై వివాదం ఉందంటూ కొన్నేళ్ల క్రితం రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్‌లో నిషేధ విభాగం(డిస్ప్యూట్)లో పెట్టారు. 1929 నుంచి నేటి వరకు తన భూమికి సంబంధించిన రికార్డులన్నీ అధికారులకు చూపి, న్యాయం చేయమని మూడేళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగటంలేదని సంబంధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



విస్సన్నపేట, న్యూస్‌టుడే: తాము సాగు చేస్తున్న భూములను ఇతరులు అన్యాక్రాంతం చేసిన సందర్భాల్లో, సరిహద్దు రైతులతో వివాదాలు ఏర్పడి, నిషేధానికి గురైన సందర్భాల్లోనూ రైతులు గతంలో కోర్టులకు వెళ్లి, సమస్యలను పరిష్కరించుకునే వారు. అన్నదాతల మధ్య ఎదురయ్యే భూవివాదాలపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ఎదురవుతున్న సమయాభావం, కోర్టుల చుట్టూ తిరిగి కర్షకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించటమే కాక, మరోవైపు కోర్టుల్లో పేరుకుపోతున్న భూవివాదాల సంఖ్యను తగ్గించి, భూవివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం న్యాయస్థానాలకు ప్రత్యామ్నాయ వ్యవస్థగా రెవెన్యూ కోర్టుల వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. దీనిలో మండలస్థాయిలో ఇద్దరు రైతుల మధ్య ఎదురయ్యే భూవివాదాన్ని మండల స్థాయిలో తహసీల్దారు కోర్టులో పరిష్కరించాల్సి ఉంది. ఇక్కడ ఏ రైతైనా తనకు న్యాయం దక్కలేదని భావిస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి కోర్టుకు అప్పీలు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఆర్డీవో కోర్టులో పరిష్కారం కాని వాటిని సబ్ కలెక్టర్ పరిధిలో నిర్వహించే కోర్టులో పరిష్కరించుకునే సదుపాయం కల్పించారు. ఈ కోర్టుల వ్యవస్థపై రైతులకు అవగాహన కల్పించకపోవటంతో పలువురు కోర్టులకు వెళ్లటం, తిరిగి తహసీల్దారు కోర్టుకు రావటం జరుగుతోంది. ఇక్కడికి వచ్చిన సాధారణ సమస్యలే ఏళ్లకు ఏళ్లు జాప్యానికి గురవుతుండగా, రెవెన్యూ అధికారులతో ఏర్పాటైన కోర్టుల ద్వారా సత్వర న్యాయం పొందాలనుకునే రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. రెవెన్యూ అధికారులను ఆశ్రయించి, ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవటంతో ఏళ్లకు ఏళ్లు వివాదాల బారిన పడిన రైతాంగం ఒకరిపై ఒకరు ద్వేషాలు పెంచుకుని, ఘర్షణలకు పాల్పడి, పోలీసులను ఆశ్రయిస్తున్న సందర్భాలు పలు ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నాయి.

వివాదాస్పదానికి కారణమిదీ..

భూములకు సంబంధించిన రికార్డులు తారుమారు కావటం, సక్రమంగా లేకపోవటం, ఆధారాలు మాయం కావటం వంటి పలు కారణాలతో ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములకు సంబంధించి, వివాదాలు ఏర్పడి, రైతుల మధ్య ద్వేషాలకు కారణంగా నిలుస్తోంది. రెవెన్యూ శాఖలో గ్రామస్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం ఉన్నప్పటికీ, భూములకు సంబంధించిన అడంగల్(భూ అనుభవ రికార్డు), 1బి(భూ యాజమాన్య రికార్డు), ఆర్ఎస్ఆర్(రీసర్వే రికార్డు), పేదలకు పంపిణీ చేసిన డీకేటీ పట్టాలకు సంబంధించిన అసైన్‌మెంటు రికార్డులే భూముల చరిత్రకు సంబంధించిన ప్రధాన ఆధారాలుగా మిగిలి, తహసీల్దారు కార్యాలయాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో రికార్డులు పోతే కొన్ని రకాల భూములు ఎవరివో నిర్ధరించే ఆధారాలు లభించని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో, జిల్లాస్థాయిలో సంయుక్త కలెక్టర్, కలెక్టర్ కార్యాలయం, ఆపై స్థాయిలో భూపరిపాలన ప్రధాన కమిషనరేట్ వ్యవస్థలు ఉన్నప్పటికీ, భూవివాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది.

జిల్లావ్యాప్తంగా పరిష్కారం కాని వివాదాలు

జిల్లాలోని వివిధ స్థాయిలో రెవెన్యూ కోర్టుల్లో పెద్ద మొత్తంలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కోర్టు పరిధికి బయటే రెవెన్యూ అధికారుల వద్ద ఇంతకు మూడు, నాలుగు రెట్ల స్థాయిలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో సుమారు 65 కేసులు ఇప్పటికే తహసీల్దార్ల పరిధిలోని మండలస్థాయి కోర్టుల్లో పరిష్కారానికి నోచుకోవటంలేదు. ఇక్కడ న్యాయం దక్కక ఆర్డీవో కోర్టులకు వెళ్లి సుమారు 570 కేసులు అక్కడ నిలిచిపోయాయి. జిల్లాస్థాయిలోనే న్యాయం కావాలని సంయుక్త కలెక్టర్ వద్దకు వెళ్లిన కేసులు సుమారు మరో 14వరకు ఉన్నాయని తెలుస్తోంది. కోర్టుల పరిధిలోకి వెళ్లిన సమస్యలే పరిష్కారానికి నోచుకోకుంటే, అధికారుల చుట్టూ తిరిగే తమ పరిస్థితి ఏంటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

నెలవారీ పదోన్నతుల్లో కొరవడిన సమన్వయం

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మత్తి కమలాకరరావు



మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకరరావు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విద్యాశాఖలో నెలవారీ పదోన్నతుల అంశంపై సమన్వయం కొరవడిందని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మత్తి కమలాకరరావు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన సంఘం నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెలవారీ పదోన్నతుల అంశంపై పాఠశాల విద్య కమిషనర్‌ను విచారించగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారని, జిల్లా విద్యాశాఖాధికారులు పాత నిబంధనలే అమలు చేస్తున్నామంటూ పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో ప్రతిష్టంభన కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో నూతన పీఆర్సీని విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కలసి కోరనున్నామని చెప్పారు. సీపీఎస్ రద్దుపై ఇప్పటికే వివిధ ఉద్యోగ సంఘాలు పోరాటం చేస్తున్నాయని, అన్ని సంఘాలతో కలిపి, పింఛను సాధన సమితి పేరుతో ఈ పోరాటాలు చేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంటా రంగారావు, రాష్ట్ర నాయకులు జకియా సుల్తానా, పి.వి.రామకృష్ణ, జిల్లా నేతలు పి.వి.అనిల్‌కుమార్, డి.శ్రీనివాస్, కె.రాజ్‌కుమార్, జి.మధుసూదనరెడ్డి, విస్సన్నపేట, ఎ.కొండూరు, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాల అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి, బట్టు రామకృష్ణ, ఆర్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా నేతగా మధుసూదనరెడ్డి

పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవాధ్యక్షునిగా విస్సన్నపేటకు చెందిన గడ్డం మధుసూదనరెడ్డి ఎంపికయ్యారు. విస్సన్నపేటలో శనివారం జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకరరావు ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మధుసూదనరెడ్డి మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసే దిశగా మరింత కృషి చేస్తానని తెలిపారు.

కార్తికేయుని సేవలో ఉన్నతాధికారులు

మోపిదేవి, న్యూస్‌టుడే: రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఆడిటర్ డి.శ్రీనివాసరావు, జిల్లా ఆడిటర్ వై.సత్యనారాయణ, విజయవాడ దుర్గగుడి ఆడిటర్ కేవీఎన్ వెంకటేశ్వరరావు శనివారం మోపిదేవిలోని శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావు వారికి పట్టువస్త్రాలతో సత్కరించి, ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలను అందజేశారు.



కార్తికేయుడ్ని దర్శించుకుంటున్న ఆడిటర్ల బృందం

మత్స్యకార సంఘ ఎన్నిక ఏకగ్రీవం

బందరుకోట(పోర్టురోడ్డు) : కలెక్టర్ ఆదేశానుసారం మచిలీపట్నం పరిధిలోని బందరుకోటలో ఉన్న మత్స్యశాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మత్స్యకార సంఘం జిల్లా ఎన్నిక ఏకగ్రీవమైంది. బందరు జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో అవనిగడ్డ మత్స్య అభివృద్ధి అధికారి రవికుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ నాగరమేష్, ఉపాధ్యక్షుడిగా తిరుమలశెట్టి మార్కండేయులు, జిల్లా డైరెక్టర్-1గా మోకా విష్ణువర్ధన్‌రావు, డైరెక్టర్-2గా లకనం నాగాంజనేయులు ఎన్నికయ్యారు. లంకె నాగమునీంద్రరావు, తమ్ము ఏడుకొండలు, లాం వెంకటస్వామి, లంకె రంగారావు, మోకా మోహనరావు, విష్ణుమూర్తుల శ్రీనివాసరావు, పెదశింగు స్వామెరులు సభ్యులుగా ఎన్నికయ్యారు. జిల్లా సంఘాన్ని జడ్పీటీసీ సభ్యుడు నారాయణ ప్రసాద్‌తో పాటు పలువురు మత్స్యకార సంఘీయులు అభినందించారు.



నూతన సభ్యులను అభినందిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్

ప్రజల కోసమే ప్రజాదివస్

భాస్కరపురం(మచిలీపట్నం),న్యూస్‌టుడే: ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడం కోసమే ప్రజాదివస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి తెలిపారు. శనివారం విజయవాడలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సబ్‌డివిజన్ పరిధిలోని నూజివీడు, నందిగామ, మైలవరం తదితర ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. మైలవరం మండలంలోని పోరాటనగర్‌కు చెందిన పెదబాలు అనే వ్యక్తి తనుండే పార్టీలోని కొందరి కారణంగా ప్రాణహాని ఉందని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించి ఎస్పీ బాధితునికి రక్షణ కల్పించాలని మైలవరం పోలీసులకు సూచించారు. నూజివీడుకు చెందిన బృందావన కన్సల్టెన్సీ నిర్వాహకుడు శివసత్యఫణికుమార్ సంస్థలో భాగస్వాములను మోసగించి నూజివీడులోకి రానీయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితులు తెలిపారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నూజివీడు పోలీసులను ఎస్పీ ఆదేశించారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి

1న నాదస్వర కళాకారుల ఊరేగింపు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: శ్రీసద్గురు త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాల్లో భాగంగా జనవరి 1న వందలాది మంది నాద స్వర, డోలు, బ్యాండ్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు రాళ్లపాటి సీతారాములు తెలిపారు. చిట్టినగర్‌లోని శ్రీనగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల కళ్యాణ మండపంలో జై దుర్గాభవానీ నాదస్వర, డోలు, బ్యాండు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీసద్గురు త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలకు సంబంధించిన కరదీపికను శనివారం సంఘ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ జనవరి 1వ తేదీ సాయంత్రం 4 గంటలకు చిట్టినగర్ అమ్మవారి ఆలయం నుంచి త్యాగరాజస్వామి చిత్రపటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాదస్వర, డోలు, బ్యాండు కళాకారుల ప్రదర్శన ప్రారంభమవుతుందని అన్నారు. సాయంత్రం కళాకారుడు నర్సీపురం రామజోగులు ఆధ్వర్యంలో నాదస్వర కచేరీ ఉంటుందని చెప్పారు. రాత్రి 10 గంటలకు శ్రీకంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులు డాక్టర్ వి. సత్యనారాయణ నాదస్వర కచేరీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కూర్మపు రుక్మాంగధరరావు, కొండేటి రాంబాబు, తోటపల్లి బాలాజీ, ఎ. శ్రీనివాస్, యు. అచ్యుతరావు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలవాలి


ప్రసంగిస్తున్న జడ్పీచైర్‌పర్సన్ గద్దె అనూరాధ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదోతరగతి ఫలితాలపై జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్యవంతమైన, ఎంతో మంది విద్యావేత్తలకు జన్మనిచ్చిన జిల్లాలో గతేడాది ఫలితాల్లో 9వ స్థానం రావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరంలో ఎ గ్రేడ్ లో ఉన్నవారికి 10కి10, బీ గ్రేడ్‌లో ఉన్న వారికి అత్యధిక మార్కులు, సీ గ్రేడ్‌లో ఉన్నవారందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. తల్లిదండ్రులతో కూడా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. గతేడాది నూరుశాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎంవీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ తరగతులు నిర్వహించాలని కోరారు. తనిఖీలకు వెళ్లిన డీవైఈవోలు కూడా ఆయా పాఠ్యాంశాల పై విద్యార్థులను ప్రశ్నించినప్పుడు ఎంత మంది సమాధానం చెబుతున్నారు.. చెప్పలేని వారు ఎంత మంది ఉన్నారని నమోదు చేసుకోవాలన్నారు. ఉపవిద్యాశాఖాధికారులు కొండా రవికుమార్(విజయవాడ), కమలకుమారి(గుడివాడ), నాగిరెడ్డి(మచిలీపట్నం), దుర్గాప్రసాద్(వీఎంసీ), ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి

గన్నవరం, న్యూస్‌టుడే : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె ప్రసంగించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యబోధన సాగుతోందన్నారు. ఇక్కడ చదివిన వారంతా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నట్లు చెప్పారు. ప్రదర్శనలు చూస్తే విద్యార్థుల్లో మేధస్సు తెలుస్తోందన్నారు. ఇలాంటి నైపుణ్యం, ఆసక్తిగల వారిని ప్రోత్సహించాలని చెప్పారు. తద్వార భావి శాస్త్రవేత్తలు అవుతారని అన్నారు. ఇలాంటివి మరిన్ని ప్రదర్శనలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్. రామకృష్ణ, డీఈవో రాజ్యలక్ష్మి, డీవైఈవో రవిసాగర్, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, ఎంపీపీ పుట్రా కవిత, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్ కలాం, సర్పంచి నీలం ప్రవీణ్‌కుమార్, ఎంఈవో బి.జి. మార్గరేట్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం డీవైఈవో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన 165 ప్రయోగాలను ప్రదర్శించారు. గెలుపొందిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

సూర్యారావుపేట: ఆదివారం సెలవు దినమైనప్పటికీ జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యుత్తు వసూలు కేంద్రాలు, మీ సేవ కేంద్రాలు పని చేస్తాయని విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎస్ఈ కోరారు.

అంతర్ వర్సిటీ టెన్నిస్ పోటీలకు డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వచ్చే నెల 2 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టెన్నిస్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి శనివారం వెల్లడించారు. ఎం.సత్యదీప్య (ఆంధ్రా వైద్య కళాశాల, విశాఖపట్నం), కేజేసీఎల్‌స్వరూప, ఎ.సంధ్యశ్రీ (విష్ణు దంత కళాశాల, భీమవరం) వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు.

బ్యాటింగ్ భళా.. బౌలర్ల హవా

- ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు
- పోటాపోటీగా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 మ్యాచ్‌లు

కానూరు, న్యూస్‌టుడే

నారాయణ విద్యా సంస్థల సహకారంతో విజయవాడ నగరంలోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం ఒక మ్యాచ్ వాక్ ఓవర్ కాగా మిగిలిన మూడు మ్యాచ్‌లు ఏకపక్షంగా సాగాయి. క్రీడాకారులు బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ చక్కని ప్రతిభ చాటారు. సీనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ ట్రిపుల్ ఐటీ, ఎన్ఆర్ఐ జట్ల నడుమ మ్యాచ్ జరగాల్సిన ఉండగా రాజీవ్ గాంధీ జట్టు రాకపోవడంతో అంపైర్లు వాక్ ఓవర్ కింద ఎన్ఆర్ఐ జట్టును విజేతగా ప్రకటించారు.


విజయం సాధించిన నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ జట్టు

'నిమ్రా' సునాయాస విజయం ›››


ఖాజా

సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంటు జట్టు.. కాకతీయ డిగ్రీ కళాశాల జట్టుపై 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. టాస్ గెలిచి కాకతీయ జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 40 పరుగులు చేసి ఆలౌట్ అయింది. నిమ్రా బౌలర్లు మొదటి నుంచి కాకతీయ బ్యాట్స్‌మెన్లను పరుగులు చేయకుండా నిలువరించారు. నిమ్రా బౌలర్లు ఎండీ ఖాజా, కరీముల్లా చెరో రెండు వికెట్లు తీశారు. కాకతీయ జట్టులో పవన్ 9 పరుగులు, భార్గవ్ 7 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నిమ్రా జట్టు 4.1 ఓవర్లలో 43 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించింది. ఆ జట్టులో విజయ్ 15 బంతుల్లో 3 ఫోర్లతో 21 పరుగులు, ఖాజా 10 బంతుల్లో 3 ఫోర్లతో 17 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డారు. ఖాజాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.


విజయానందంలో రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు

రాణించిన రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు ›››


సాయి వరుణ్

జూనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు.. పొట్టి శ్రీరాములు పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన ట్రిపుల్ ఐటీ జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పొట్టి శ్రీరాములు పాలిటెక్నిక్ జట్టు 9.1 ఓవర్లలో 37 పరుగులకే ఆలౌట్ అయింది. ట్రిపుల్ ఐటీ బౌలర్లు సాయివరుణ్ 3 వికెట్లు, సాయిప్రసాదు 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు 4.4 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 39 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ జట్టులో జీవన్ 12 బంతుల్లో రెండు ఫోర్లతో 24 పరుగులు, కిరణ్ 15 బంతుల్లో 8 పరుగులు చేశారు. 3 వికెట్లు తీసిన సాయి వరుణ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నారు.

గమనిక : 1.1.2018 నుంచి జరిగే మ్యాచ్‌లు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతాయి. క్రీడాకారులు నిర్దేశించిన సమయానికి రావాలి. వచ్చేవారు తప్పనిసరిగా పదో తరగతి అసలు మార్కుల జాబితాలు, గుర్తింపు కార్డులు తీసుకు రావాలి.

21 పరుగుల తేడాతో పీబీ సిద్ధార్థ జట్టు గెలుపు ›››


సురేష్

సీనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జట్టు.. పీవీపీఎస్ఐటీ జట్టుపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి పీబీ సిద్ధార్థ జట్టు బ్యాటింగ్ ఎంపిక చేసుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేసింది. సురేష్ 27 బంతుల్లో 33 పరుగులు, దినేష్ 23 బంతుల్లో 3 ఫోర్లతో 27 పరుగులు చేశారు. పీవీపీ బౌలర్లు కార్తీక్, మహేష్ చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పీవీపీ జట్టు 10 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసి పరాజయం పాలయింది. ఆ జట్టులో ఫయాజ్ 26 బంతుల్లో 3 ఫోర్లతో 32 పరుగులు, గౌతమ్ 11 బంతుల్లో 13 పరుగులు చేశారు. పీబీ బౌలర్లలో పరుశురామ్, మురళీ చెరో రెండు వికెట్లు తీశారు. 33 పరుగులు చేసిన సురేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రకటించారు.


సత్తాచాటిన పీబీ సిద్ధార్థ జట్టు

నేటి మ్యాచ్‌లు ›››

జూనియర్స్ విభాగం
- కాకతీయ జూనియర్ కళాశాల × శ్రీగాయత్రి జూనియర్ కళాశాల
- ప్రభుత పాలిటెక్నిక్ కళాశాల × మిక్ పాలిటెక్నిక్ కళాశాల

సీనియర్స్ విభాగం
- ఆంధ్ర లయోల × వీఆర్ సిద్ధార్థ కళాశాల
- ఉషారామా × ఆంధ్ర లయోల కళాశాల

రేపటి మ్యాచ్‌లు ›››

జూనియర్స్ విభాగం
- ఆంధ్ర లయోల × పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల
- కేబీఎన్ జూనియర్ కళాశాల × శ్రీవిద్యా ఆర్ట్స్ అండ్ సైన్సస్ జూనియర్ కళాశాల

సీనియర్స్ విభాగం
- ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల × పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల జట్టు
- ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల × నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్

మృత్యువులోనూ వీడని రక్తసంబంధం

■ ఆటోని ఢీకొట్టిన కారు ■ నలుగురి దుర్మరణం ■ పలువురికి గాయాలు

మైలవరం, న్యూస్‌టుడే

ఆ ఇల్లాలికి మార్కెట్‌కు వెళ్లాలన్నా భర్త తోడు కావాలి.. ఏదైనా కొనాలన్నా భర్త పక్కనే ఉండాలి. విధి ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టిందేమో కానీ.. చర్చిలో ప్రార్థనకు భర్త ముందుగానే బయలుదేరి వెళ్లగా, భార్య బంధువులతో కలిసి వెనుక ఆటోలో బయలుదేరింది. ఆటోలో ఎక్కి వస్తున్నామని భర్తకు ఫోన్ చేసి కూడా చెప్పింది. నిమిషాల వ్యవధిలోనే మృత్యువు ఆమెను వెంటాడింది. అందరూ కలిసి ప్రార్థన చేయడానికి సిద్ధమవుతున్న భర్తకు, భార్యతో పాటు రక్తసంబంధీకులు మరణించారన్న వార్త పిడుగుపాటులా మారింది. హుటాహుటిన మైలవరం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్న ఆయన మృతదేహాలను చూస్తూ విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. అతడ్ని నిలువరించడం ఎవరి తరం కాలేదు. 'తోడు లేకుండా ఎక్కడికీ వెళ్లని దానివి, ఎలా వెళ్లిపోయావంటూ..' రోదిస్తున్న అతడిని చూసి అక్కడున్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం మధ్యాహ్నం మైలవరం విద్యుత్తు ఉపకేంద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యను కోల్పోయిన భర్త సగ్గురి రాజు రోదనలు మిన్నంటాయి.



క్షతగాత్రులను అంబులెన్స్‌కు ఎక్కిస్తున్న పోలీసులు, సిబ్బంది



కారులో ప్రయాణించిన వారి నుంచి వివరాలు సేకరిస్తున్న నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ, ఎస్సై

బస్ కండక్టర్‌గా పనిచేస్తూ...

మండలంలోని పుల్లూరుకు చెందిన రాజు దాదాపు 20 ఏళ్లుగా ఆర్టీసీలో బస్ కండక్టర్‌గా పని చేస్తున్నారు. భార్య లత, ఇద్దరు పిల్లలతో కలిసి మైలవరంలో స్థిరపడి సొంత ఇల్లు నిర్మించుకున్నారు. ప్రతి వారం తమ స్వగ్రామమైన పుల్లూరులో నిర్మించిన సెవెంత్‌డే చర్చిలో కుటుంబ సభ్యులంతా కలిసి ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇటీవల క్రిస్మస్ వేడుకలను కూడా అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం కూడా పెద్ద ఎత్తున ప్రార్థనలు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. రాజు కుటుంబంతో పాటు, అతని వద్దే ఉండే మతి స్థిమితం సరిగా లేని భార్య సోదరి నాగమణి, పిన్ని మందా రూతుమ్మ, పిన్ని కూతురు మేరీ, ఇతర బంధువులంతా కలిసి రాజు బావ మరిది నాగేశ్వరరావు ఆటోలో పుల్లూరు బయలుదేరారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకుంటూ వెళ్తున్న సమయంలో విద్యుత్ ఉపకేంద్రం వద్ద వంకరలు తిరుగుతూ వేగంగా వస్తున్న కారు కనిపించింది. ప్రమాదాన్ని శంకించిన నాగేశ్వరరావు అప్రమత్తమయ్యే లోగా కారు వచ్చి ఆటోను గట్టిగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జయ్యింది. లత, నాగమణి, మేరీ అక్కడికక్కడే మరణించారు. నాగేశ్వరరావును చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లగా.. అక్కడ మృతి చెందాడు. మృతదేహాలను మైలవరం ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదం అలముకుంది. రాజు బావ మరిది నాగేశ్వరరావు తనకున్న కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూనే ఆటో నడిపి జీవనం సాగిస్తున్నారు. తన సోదరి కుటుంబాన్ని మైలవరం నుంచి పుల్లూరు ప్రార్థనలకు తరచూ తీసుకెళ్తుంటారు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మరో సోదరి నాగమణి మానసికంగా వికలాంగురాలు కావడంతో ఆమె కూడా అతనితోనే మైలవరంలో ఉంటోంది. ప్రమాదంలో మరణించిన మందా మేరీ (17) మైలవరంలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఆమె రాజుకు పిన్ని కూతురు కాగా, తల్లి రూతుమ్మతో కలిసి ప్రార్థనకు బయలుదేరి మృత్యువాత పడింది. రూతుమ్మ తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతోంది. కుమార్తె మరణించిన సంగతి ఆమెకు తెలియనీయలేదు. అందరూ రక్తసంబంధీకులు కావడం విశేషం. ప్రమాద విషయం తెలుసుకుని పుల్లూరు, మైలవరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది. పుల్లూరుకు చెందిన ఏఎంసీ మాజీ ఛైర్మన్ వజ్రాల కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు రాము, పుల్లూరు సర్పంచి రాములు, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు క్షతగాత్రులను, బాధితులను పరామర్శించారు.



గాయపడిన సతీష్, రాహుల్, రూతుమ్మ, యశస్విని



గుండెలవిసేలా విలపిస్తున్న లత భర్త రాజు, బంధువులు

డీఎస్పీ ఆరా..

నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు వచ్చి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కారులో ప్రయాణించి గాయపడిన వారిని వివరాలు అడిగారు. తామంతా తమ బంధువును బెంగళూరు బస్సు ఎక్కించడానికి ఖమ్మం జిల్లా పాల్వంచ నుంచి విజయవాడ కారులో బయలుదేరినట్లు తెలిపారు. కుక్క అడ్డు రావడంతో తప్పించే ప్రయత్నంలో ప్రమాదం జరిగిందని వారు పోలీసులకు వివరించారు. కారులో ఏడుగురు ప్రయాణిస్తుండగా... వారిలో ముగ్గురికి గాయాలయ్యాయి. వారికి మైలవరంలో ప్రాథమిక చికిత్స చేసి విజయవాడ తరలించారు.

పోలీసులు సాయం

క్షతగాత్రులను మైలవరం ఆస్పత్రి నుంచి విజయవాడకు తరలించే క్రమంలో ఆస్పత్రి సిబ్బందికి సీఐ రామచంద్రరావు, ఎస్సై రామకృష్ణ, పోలీసు సిబ్బంది సహకరించారు. పలువురు క్షతగాత్రులను స్ట్రెచర్, చేతులపై తీసుకుని అంబులెన్స్‌లో ఎక్కించారు. సంఘటనా స్థలం నుంచి మృతదేహాలు, క్షతగాత్రులను తరలించడానికి ఆటో డ్రైవర్లు సహకరించారు.

వీఆర్వో పాయేసు సస్పెన్షన్


కైకలూరు, న్యూస్‌టుడే: రైతుల నీటితీరువా శిస్తుల వసూళ్లలో అక్రమాలకు పాల్పడిన వీఆర్వో గుర్రం పాయేసును విధుల నుంచి తొలగిస్తు కలెక్టర్ శనివారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మండలంలోని ఆలపాడు, సోమేశ్వరం గ్రామాల్లోని పని చేసిన సమయంలో ఆయన రైతుల నుంచి వసూలు చేసిన పన్నులు సక్రమంగా ప్రభుత్వానికి చెల్లించకుండా సొంతానికి వాడుకోవడంపై మూడు రోజులుగా విచారణ జరుగుతోంది. సుమారు రూ. 10 లక్షల నుంచి రూ. 12 లక్షలు ప్రభుత్వానికి జమ కావాల్సిన సొమ్మును వాడుకున్నాడనే రైతుల ఫిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదు కావడంతో విధుల నుంచి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం పాయేసు కలిదిండి మండలం కోరుకొల్లు వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రికే కలిదిండి రెవెన్యూ అధికారుల ద్వారా విధుల నుంచి తొలగించిన ఉత్తర్వులు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఎస్సీ సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

తెదేపా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు మునియ్య

తిరువూరు, న్యూస్‌టుడే: ఎస్సీ సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెదేపా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వాసం మునియ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ మల్లికార్జునరావు, ఎస్సీ విభాగం నాయకులు మోదుగు వెంకటేశ్వరరావు, నామా వెంకటేశ్వరరావు, గొల్లమందల శ్రీనివాసరావులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. దళితులపై దాడులకు పాల్పడుతూ తెదేపా ప్రభుత్వం రాక్షసపాలన సాగిస్తోందని వైకాపా నాయకుడు మేరుగ నాగార్జున చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి, పిల్ల కాంగ్రెస్ నుంచి వచ్చిన నాగారుర్జున మరోసారి నోటికొచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర - 106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.56 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

బలవన్మరణం..

★ లక్ష్మీపురంలో ఇంటర్ విద్యార్థిని
★ గంపలగూడెంలో ఆటోడ్రైవర్

లక్ష్మీపురం(తిరువూరు), న్యూస్‌టుడే: చదువుకోవటం ఇష్టం లేక ఇంటర్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని లక్ష్మీపురం శివారు రాయగూడెంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గొల్లమందల వెంకటనారాయణ కుమార్తె మైనా తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 20 రోజులుగా కళాశాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటోంది. మధ్యాహ్న సమయంలో టీవీ రిమోట్ విషయంలో తమ్ముడితో గొడవ పడగా తల్లి మందలించింది. తాపీమేస్త్రీగా పనిచేసే మైనా తండ్రి వెంకటనారాయణ మధ్యాహ్నం ఇంటికి రాగా తల్లి భోజనం పెడుతున్న సమయంలో అక్కడి నుంచి బయటకు వెళ్లింది. కొద్దిసేపటి తరువాత ఇంటి వెనుక ఉన్న వసరాలో దూలానికి చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కన్పించటంతో కంగారుపడిన తల్లిదండ్రులు చున్నీని కోసి కిందకు దించారు. చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా అప్పటికే కన్నుమూసినట్లు వైద్యులు నిర్ధరించటంతో మృతదేహాన్ని ఇంటికి తరలించారు. సమాచారం అందుకున్న సెక్టార్-2 ఎస్సై ఎం. మోహనరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతురాలు గొల్లమందల మైనా



హరిబాబు మృతదేహం

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

గంపలగూడెం: తిరువూరు మండలం చింతలపాడుకు చెందిన ఆటో డ్రైవర్ చావల హరిబాబు (36) గంపలగూడెం సమీప కొమిర మేజర్‌కు ఆనుకుని ఉన్న మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. మృతుడు గురువారం ఇంటి నుంచి ఆటోతో వెళ్లాడు. రెండు రోజులుగా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతుకుతున్నారు. శనివారం మధ్యాహ్నం గంపలగూడెం సమీప మామిడి తోటలో అతని మృతదేహం చెట్టుకు వేలాడుతూ ఉండటం గమనించారు. ఆటో కొమిర మేజర్‌పై ఉంది. అటుగా రాకపోకలు సాగించే కొందరు గుర్తించి సమాచారం ఇవ్వడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ కలహాలతో హరిబాబు ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని సోదరుడు తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. శివరామకృష్ణ శనివారం తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

నకిలీ మిర్చి నారు బాధిత రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య

ఎ(ర్రమాడు, వావిలాల(తిరువూరు), న్యూస్‌టుడే: గంపలగూడెం మండల పరిధిలో నకిలీ మిర్చి నారు సాగు చేసి ఆర్థికంగా నష్టపోయిన బాధిత రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రైతు యాత్ర శనివారం ఎర్రమాడు, వావిలాల, మునుకుళ్ల మీదుగా తిరువూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిహారం నిర్ణయించిన తరువాత చెల్లించే విషయంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సీతారామిరెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

రాజుపేట (పోర్టు రోడ్డు): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజుపేట లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు న్యాయమూర్తి సోని చేతులమీదుగా బహుమతులు అందజేశారు కరస్పాండెంట్ నవీన్‌కృష్ణ, ప్రధానోపాధ్యాయని శ్రీదేవి పాల్గొన్నారు.

సందడిగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

పోర్టు రోడ్డు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి చింతగుంటపాలెంలోని నాగార్జున పాఠశాలలో శనివారం ఆంగ్ల సంవత్సర వేడుకలు నిర్వహించారు. పలు సినీ గీతాలు, దేశభక్తి గేయాలకు విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్కిట్లు, హాస్యం, ఏకపాత్రాభినయం తదితర వాటిల్లో విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. ప్రిన్సిపల్ సుందర్‌రామ్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం



శిబిరం ప్రారంభించి పర్యవేక్షిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణరావు తదితరులు

గొడుగుపేట,న్యూస్‌టుడే: ఆరోగ్యంపై అందరికీ అవగాహన అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణరావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘ భవనంలో శనివారం మచిలీపట్నం న్యాయవాదుల సంఘ సౌజన్యంతో అన్నపూర్ణ ఇంటర్‌నేషనల్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, ప్రధాన కార్యదర్శి రాజగురువు తదితరులు ప్రసంగించారు. శిబిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు, న్యాయశాఖ సిబ్బందికి వైద్యులు దంత పరీక్షలు చేశారు.

మరుగుదొడ్ల వాడకంతో రోగాలు దూరం

ఎస్.ఎన్.గొల్లపాలెం(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: ప్రజలు మరుగుదొడ్లను సక్రమంగా వాడినప్పుడే రోగాలు దూరమవుతాయని ఎస్.ఎన్.గొల్లపాలెం సర్పంచి మాట్రా మోహన్‌నాంచారయ్య అన్నారు. ఆత్మగౌరవ దీక్ష-స్వచ్ఛ కృష్ణలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీ మహిళలతో శనివారం సర్పంచి సమావేశాన్ని నిర్వహించారు. మరుగుదొడ్ల వాడకంతో కలిగే ప్రయోజనాలు, వాడకపోతే ఎదురయ్యే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినేషన్ చేయించారు. ఎంపీయూపీ పాఠశాలలో సైతం ట్యాంకులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాసరావు, వీఆర్వో నాంచారయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, వీవో భవానీ, డ్వాక్రా మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆంధ్రా బ్యాంకు సందర్శన

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: అనిబీసెంట్ శిశు విద్యా మందిరం పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులు తమ క్షేత్రపర్యటనలో భాగంగా శనివారం ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఆంధ్రా బ్యాంకును సందర్శించారు. బ్యాంకు మేనేజర్ రాజబాబు, సిబ్బంది విద్యార్థులకు బ్యాంకు కార్యకలాపాలను గురించి తెలిపారు. డబ్బులు డిపాజిట్ చేయడం, విత్‌డ్రా చేసుకోవడం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర విధానాల గురించి వివరించారు. సీనియర్ ఆఫీసర్ మునీర్ బ్యాంకు పనివేళలు, బ్యాంకింగ్ వ్యవస్థ విశిష్టత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయని సీవీ రమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికి సన్నద్ధులుకండి: ఎంపీడీవో



సమావేశానికి హాజరైన అధికారులు



మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: బందరు మండలంలో నిర్వహించనున్న జన్మభూమి- మాఊరు గ్రామసభలకు అధికారులంతా పూర్తిస్థాయిలో సన్నద్ధులై ఉండాలని ఎంపీడీవో జీవీ సూర్యనారాయణ అన్నారు. జన్మభూమి గ్రామసభల నిర్వహణ అంశంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో ఎంపీడీవో సూర్యనారాయణ, తహసీల్దారు నారదమునిలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 10వ తేదీ వరకు మండల పరిధిలోని 34 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి గ్రామసభలోనూ కుటుంబ వికాసానికి సంబంధించి ఒక అంశంపై, సమాజ వికాసానికి సంబంధించి ఒక అంశంపై చర్చ నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా కుటుంబ, సమాజ వికాసాలకు సంబంధించి సీఎం ప్రసంగాన్ని దృశ్యరూపంలో ప్రజలకు చూపించనున్నట్లు వెల్లడించారు.

పూర్తిస్థాయిలో గణాంకపూరితంగా ఉన్న నివేదికలతో అధికారులంతా హాజరుకావాలన్నారు. గ్రామసభలు జరిగే గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి ఆరోగ్య, పశు శిబిరాలు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదనుగుణంగా సిద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు నారదముని, వివిధ విభాగాలకు చెందిన మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమం..ప్రతి వార్డూ అభివృద్ధి



చంద్రన్నబీమా పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్

గొడుగుపేట,న్యూస్‌టుడే: పట్టణంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు ప్రతి వార్డునూ అభివృద్ధి చేసే దిశగా కృషిచేస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో చేపట్టిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సైతం పక్కా ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. పేదలు తమ సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒక్కో ఇంటికి రూ. 2.50లక్షలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అబ్దుల్ అజీమ్, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

పట్టణంలోని 42వ వార్డుకు చెందిన పి.వెంకటేశ్వరరావు ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులకు ఛైర్మన్ బాబా ప్రసాద్ బీమా సాయాన్ని అందించారు. అంజిబాబు, ధనికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవాలు

పట్టణంలోని 3, 14 వార్డుల్లో ఉరుసు ఉత్సవాలు నిర్వహించగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రాంతాలను విద్యుద్దీపాలతో అలంకరించగా ఉత్సవ శోభ సంతరించుకున్నాయి. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ చాదర్ సమర్పించారు. అబ్దుల్‌అజీం, బాషు, బోగిరెడ్డి వెంకటేశ్వరరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి సేవ చేయాలి

భాస్కరపురం,న్యూస్‌టుడే: సమాజంలో ఉండే ప్రతి వ్యక్తి ఇతరులకు చేతనైనంత సేవ చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ పిలుపునిచ్చారు. ఇటీవల ఇనగుదురుపేటలో విద్యుదాఘాతం వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన షేక్ అర్షి కుటుంబానికి నిత్యావసరాలను, దుస్తులు, ఆర్థిక సహాయాన్ని అందించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ సిలార్‌దాదా మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినపుడు సేవా దృక్పథంతో తోచినంత సహాయం అందించాలని అన్నారు. లంకిశెట్టి మిత్రబృందం ఆధ్వర్యంలో చేపట్టిన వితరణలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ పంచపర్వాల సత్యనారాయణ, కార్యదర్శి గడ్డంరాజు, లంకిశెట్టి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే మాధవ సేవ



సభలో మాట్లాడుతున్న వక్త, చిత్రంలో సూపరింటెండెంట్, తదితరులు

భాస్కరపురం,న్యూస్‌టుడే: మానవ సేవే మాధవ సేవ అని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.జయకుమార్ పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్సులుగా దీర్ఘకాలంగా సేవలందించిన మేరుగు ప్రమీలా, అయ్యగారి రాధాలక్ష్మీనరసమాంబల పదవీ విరమణ సందర్భంగా శనివారం వైద్యశాల సమావేశ మందిరంలో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 34 ఏళ్లపాటు విశ్రాంతి లేకుండా పేదలకు సేవ చేయడం భగవంతుని వరంగా భావించాలని అభిప్రాయపడ్డారు. స్టాఫ్‌నర్సుగా ఉద్యోగం ప్రారంభమై అంచెలంచెలుగా ఎదిగి నేడు నర్సింగ్ సూపరింటెండెంట్‌గా ప్రమీలా అందించిన సేవలు అభినందనీయం అన్నారు. పలువురు ఉద్యోగులు వారితో తమకున్న అనుబంధాలను తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో అల్లాడ శ్రీనివాసరావు, తూర్పు కృష్ణా ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు ఉల్లి కృష్ణ, ఏపీవీవీపీ ఉద్యోగుల సంఘ కార్యదర్శి భట్రాజు రాంబాబు, నర్సింగ్ సిబ్బంది ప్రమీలా, డాక్టర్లు చాముండేశ్వరి, నీలిమా భాజపా నాయకురాలు కరెడ్ల సుశీల, ఆసుపత్రి సిబ్బంది, నర్సులు, వైద్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి

ఈడేపల్లి,(భాస్కరపురం)న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసమే విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సంఘం కృషి చేస్తోందని ఆ సంఘ అధ్యక్షుడు పి.ఈశ్వరరావు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బెల్ కంపెనీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేయడం అభినందనీయం అన్నారు. సంఘం ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగులకు పింఛను, పీఎఫ్‌లను ప్రభుత్వం సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సమావేశంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ప్రదర్శనలో దుర్యోధనుడుగా ప్రవీణ్, శ్రీకృష్ణుడుగా హేమచంద్రికల నటన సభికులను విశేషంగా అకట్టుకుంది. లిటిల్ ఏంజెల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చేసిన ఆటపాటలు శ్రోతల మన్ననలు పొందాయి. తొలుత అమరులైన ఉద్యోగులకు నివాళులర్పించారు. సభానంతరం పలువురు సీనియర్ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బి.కోటేశ్వరరావు, సభ్యులు కె.వెంకటేశ్వరరావు, ఆర్.వీరాస్వామి, పి.స్వామి, వి.ప్రసాద్, టీఎన్. రావు, ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.






సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు, మాట్లాడుతున్న సంఘ సభ్యుడు

శ్రద్ధాంజలి

అనురాగానికి, ఆప్యాయతలకు ఆనవాలుగా నిలచి, మంచితనం మూర్తీభవించిన మానవతావాదిగా నిరాడంబరతకు నిలువెత్తు దర్పణంగా ఉంటూ.. మమ్మల్ని కంటికిపాపలా కాపాడిన మా ఇంటి మహనీయుడు శ్రీ **కొల్లూరి రామకృష్ణారావు** గారి మరణం మాకు ఎన్నటికి తీరని లోటు. దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... **కుటుంబ సభ్యులు**



కీ॥శే శ్రీ కొల్లూరి రామకృష్ణారావు గారు
మచిలీపట్నం

కుమారులు		కోడళ్ళు
భాస్కరసుధీర్	-	లక్ష్మీకుమారి
మురళీకృష్ణ	-	సుధారాణి
సంపత్‌కుమార్	-	ప్రమీలారాణి
విజయశ్రీనివాస్	-	గాయత్రిదేవి (లేటు)
రవికుమార్	-	త్రివేణి
మదన్‌మోహన్	-	రజనికుమారి
అశోక్‌కుమార్	-	జ్యోతినాగసురేఖ

సూర్యచంద్రభగవాన్ గుప్తా

కుమార్తెలు అల్లుళ్ళు

చిట్టూరి గిరిజాకుమారి - రామమోహనరావు

కొనకళ్ళ లక్ష్మీకుమారి - వెంకటరామచంద్రవరప్రసాద్

మనుమలు

శ్రవణ్‌సందీప్, భానుప్రకాష్,
అజయ్, హరిహరన్, రోహిత్,
చిట్టూరి సతీష్- వసంత,
కొనకళ్ళ రవిశంకర్ (USA) - సౌజన్యలక్ష్మీ,
కొనకళ్ళ ప్రవీణ్- పూర్ణిమ,
కొనకళ్ళ కృష్ణకళ్యాణ్

మనుమరాండ్రు

చంద్రిక, కీర్తినిశ్చల, గీతిక, వైష్ణవి,
యెనిశెట్టి భానులక్ష్మీ (USA) - సురేష్,
నార్ల మాధవి (USA) - ప్రవీణ్,
బొగ్గవరపు పల్లవి - రాజేష్‌కుమార్

మునిమనుమలు

Y. రుత్విక్, Ch. శ్రేయ, Ch. మోక్ష,
N. సాత్విక్, K. సమన్వి


- **మోటమర్రి వెంకట బాబాప్రసాద్** — మున్సిపల్ చైర్మన్, మచిలీపట్నం
- **దేవత శ్రీకాంత్** — కాంట్రాక్టర్, MTM
Tolet for 2BHK Ground & 1st Floor Fully Furnished Parthasaradhi Street Kamakotinagar, Vijayawada. ✆ 80993 96333.

3B/R Flat for Rent Opp: DV Manar, Sindhu Bhavan Lane, Brindavan Colony, Near Bandar Road, Cont: 90635 79566.

3 B/R 2 Car Park Lords Palace Opp: NAC, Gurunanak Colony, Posh Apt, 1st Floor with all Emenities. ✆ 94936 08867, 93989 86886.

విజయవాడ కంచుకోటవీధి (మేరీ స్టెల్లా కాలేజ్ ఎదురుగా) 3 BHK డూప్లెక్స్ అపార్ట్‌మెంట్ కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. ✆ 98487 91555.

LICకాలనీ రమేష్ హాస్పటల్ రోడ్, భారత్ గ్యాస్ గోడౌన్ రోడ్‌లో 3 BHK E/F, G/F ఇండివిడ్యువల్ హౌస్ రెసిడెన్షియల్స్ / ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 94402 37378, 94416 38811.

శ్రీనివాసనగర్ బ్యాంక్‌కాలనీ 6వ రోడ్డు ప్లాట్ నెం. 362 1st ఫ్లోర్ 2000 S.Ft. 3 BHK & రెండో ఫ్లోర్‌లో 2BHK అద్దెకు కలవు. ✆ 92464 12032.

4BHK Duplex House Bhavanipuram, Swathi Cinema road, near Sivalayam, Rent 20,000/-. Cell: 9182234916, 9949396317.

3BHK Furnished Flat, Sreenivasa Nagar, Bank Colony, Water Tank road, Sree Godaha Ranganadh Nivas. Cell: 9100664274.

3 Bhk 1660 Sft Super Deluxe Flat 1st Flr G+2 House Currency Nagar End Govt Employees Pref. ✆ 9440988881

3 BHK Indipendent F.F. New Finishing House at VJA Bhavanipuram, Manavmandir Rd., for Rent. Specious Car Parking. ✆ 94407 48625.

3BHK On First Floor. Of An Individual House, At Benzcircle, ★ Rent For Family. ✆ 85004 88305.

పటమటలంక పుట్టరోడ్‌లో 2 BHK ప్లాటు పుల్లీ ఫర్నిష్డ్, కారు పార్కింగ్ & ఇబ్రహీంపట్నం, కేరళ హోటల్ దగ్గర 2 BHK కారు పార్కింగ్‌తో అద్దెకు. ✆ 79895 98071.

గొల్లపూడి ఆంధ్రహాస్పిటల్ ఎదురుగా అంబేద్కర్ కాలనీలో శ్రీసాయిప్యాలెస్ గ్రూప్‌హౌస్‌నందు 2 B/R ఫ్లాట్స్ -9, లిఫ్ట్ 2 వీలర్ పార్కింగ్‌తో అద్దెకు. ✆ 92464 74430.

విజయవాడకు సమీపం తాడేపల్లిలో డోలస్ నగర్ మన దాబా వెనుక 2BHK ఫ్లాట్ 6 కార్ పార్కింగ్‌తో అద్దెకు కలవు. ఆఫీసులకు అనువైనవి. ✆ 94915 56706.

3 BHK 3rd ఫ్లోర్ 2000 S.Ft. నాగార్జుననగర్ ఆయుష్ హాస్పటల్ దగ్గర ఆఫీసులకు/రెసిడెన్షియల్‌లకు అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 93913 77726, 90320 77570.

రామవరప్పాడు, కొట్టెవారివీధిలో 2 BHK డీలక్స్ ఇండిపెండెంట్ హౌస్ పూజ గది, కారు పార్కింగ్ అన్ని సౌకర్యములతో ఉద్యోగస్థులకు అద్దెకు. ✆ 94910 91679.

Pavan Rental Agency నగరంలో 2, 3 B/R ఇళ్ళు, ప్లాట్లు, ఆఫీసులు, గోడౌన్లు, బ్యాచిలర్ రూమ్స్ అద్దెకు కావాలన్నా, ఇవ్వాలన్నా. ✆ 93935 77680, 94401 40587.

బందరురోడ్డుకు 1 KM యనమలకుదురు లాకులవద్ద G/F 1 B/R హౌస్ ఫస్ట్ ఫ్లోర్ 2 B/R హౌస్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలవు. శ్రీ సాధన రెంటల్ ఏజెన్సీ, VJA. ✆ 0866- 2470680, 92464 77680.

గాంధీనగర్, రైల్వేస్టేషన్ రోడ్‌లో లేపాక్షి ఎదురు సందు కోటావారి వీధిలో గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీసులకు, ఫస్ట్‌ఫ్లోర్ రెసిడెన్స్‌కు అద్దెకు కలదు. సంప్ర ✆ 93466 73555.

ప్రసాదంపాడు హౌస్ నెం. 7-5/3 శ్రావణి నిలయం శ్రీ రమేష్ నిలయం రోడ్ ఫోర్డ్ షోరూమ్ Opp, ఇండివిడ్యువల్ హౌస్ 2 B/R అద్దెకు కలదు. ✆ 89191 98704.

కృష్ణలంక పాత పోస్టాఫీస్ బజార్ చివర HSS స్ట్రీట్‌లో 2nd ఫ్లోర్‌లో 3BHK పుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ మరియు 2BHK ఫ్లాట్ అద్దెకు ✆ 78937 38999, 89789 45999

VJA తాడిగడప క్వాలిటి ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరి దగ్గర, లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్స్ (L.V.G)లో (G+1) ఇండిపెండెంట్ హౌస్ (న్యూ) నెం: 40 అద్దెకు. ✆ 88859 38953

NAC కళ్యాణమండపం ప్రక్కరోడ్డు KSN క్లాసిక్ (201) 2042 S.Ft (+1) 250 S.Ft కార్ పార్కింగ్‌తో 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 91604 71758

చుట్టుగుంట BSNL ఆఫీసు ఎదురు రోడ్డు, 2nd ఫ్లోర్ పెంట్‌హౌస్ 2 గదులు, కిచెన్‌తో అద్దెకు కలదు. అద్దె 6వేలు. చిన్న కుటుంబం (హిందువులకు) ✆ 98482 35312

కానూరు వృద్ధాశ్రమం దగ్గర గాయత్రి నిలయంలో 2 BHK ఫ్లాట్స్ - 5 మొత్తం 7000 S.Ft మొత్తముగా లేదా విడివిడిగా అన్ని సౌకర్యములతో అద్దెకు కలవు ✆ 94903 39979.

శ్రీనివాసా బ్యాంకు కాలనీ మిలటరీ క్యాంటీన్ రోడ్డులో ప్లాటు నెం: 148 (ఇండిపెండెంటు) 2వ ఫ్లోరులో 3 B/R ఫ్లాట్ లిఫ్ట్, కార్‌పార్కింగ్, గ్రిల్సుతో అద్దెకు. ✆ 90306 66201.

గొల్లపూడి దగ్గర, గుంటుపల్లి Surya Towers నందు 3 BHK (2375 S.Ft.) ఫ్లాట్ (నెం. 405) ఆఫీస్‌లకు, ఫ్యామిలీస్. ✆ 88860 77771.

మొగల్రాజపురం మెట్రో ప్రక్కన మైహోమ్ అపార్ట్‌మెంట్ B బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్‌లో 3 B/R ఫ్లాట్ రెసిడెన్షియల్ (ఉద్యోగులకు మాత్రమే)/ ప్రొఫెషనల్ ఆఫీసులకు అద్దెకు. ✆ 95429 22722.

ఎనికేపాడు యూనియన్ బ్యాంక్ రోడ్డు సాయిరామ్ ఎన్‌క్లేవ్ IInd ఫ్లోర్, ఫ్లాట్ నెం: 302 నందు 3 B/R ఫ్లాట్ కార్‌పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 80742 78631.

దుర్గాపురం గణపతిరావు రోడ్డు BRTS రోడ్డుకి దగ్గర్లో 2B/R పోర్షన్ అద్దెకు కలదు. (ఫ్యామిలీస్‌కి మాత్రమే). ✆ 93966 67333.

రామవరప్పాడు హైస్కూల్ రోడ్‌లో 2 B/R ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. సంప్రదించండి: 90256 65100.

సింగ్‌నగర్ నందమూరినగర్‌లో నెప్పల్లి హౌస్ డోర్ నెం: 43-106-43A, 2 B/R ఇండివిడ్యువల్ హౌస్ కార్‌పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98665 83364.

లబ్బీపేట ప్రశాంతి హాస్పటల్స్ వెనుక పెంట్ హౌస్ (4th Flr), 1 BHK (గ్రౌండ్ Flr)లో అద్దెకు ఇవ్వబడును. ✆ 94901 79349.

COMMERCIAL

3000 S.Ft. Commercial Space 1st Floor 8 KVA Power for Godowns/Offices at New Autonagar, Kanuru. ✆ 94406 48138.

విజయవాడ ఆటోనగర్ 4th క్రాస్‌రోడ్డులో 2,500/- S.Ft. గల గోడౌన్ మరియు 1,500/- గ॥ల ఖాళీస్థలము C & F ఏజెన్సీలకు, ఇండస్ట్రీస్‌కు అద్దెకు. ✆ 77024 99090.

సూర్యారావుపేట దాసరివారి వీధి II ఫ్లోర్‌లో 3200 S.Ft ఆఫీసుకి/ GH/ రెసిడెన్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1500 S.Ft & 1000 S.Ft గోడౌన్‌కు అద్దెకు. ✆ 88866 51320.

అద్దెకు

◆ విజయవాడలో ఒక్కొక్క ఫ్లోర్ 7,000 చ.అ.ల చొప్పున 35,000 చ.అ.లు విడివిడిగా గాని మొత్తంగా గాని అద్దెకు కలదు. fully furnished ready to occupy, జనరేటర్, లిఫ్ట్, వాటర్ ప్లాంట్, గ్యాస్ సౌకర్యంతో.

◆ విజయవాడ బందరు రోడ్డు లాటి గేట్‌వే హోటల్ ఎదురుగా ఫ్లోర్‌కు 2,000 చ.అ.ల చొప్పున 10,000 చ.అ.లు విడివిడిగా గాని మొత్తంగా గాని అద్దెకు కలదు. fully furnished ready to occupy, జనరేటర్, లిఫ్ట్, వాటర్ ప్లాంట్, సౌకర్యంతో.

Ph: 8179634353

ఏలూరు రోడ్ అరండల్‌పేట రామమందిరంవీధిలో W/F 750 S.Ft. గ్రౌండ్‌ఫ్లోర్ 1st ఫ్లోర్‌లో 300 S.Ft. 2 షాపులు ఆఫీసు/ గోడౌన్/ షాపులకు అద్దెకు. ✆ 80089 99831.

విద్యాధరపురం, గుప్తాసెంటర్ తూనుగుంట్ల వెంకటరత్నం స్ట్రీట్‌లో 1500 S.Ft. గల గ్రౌండ్ ఫ్లోర్ గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 99085 13377.

ఆటోనగర్ 5వ రోడ్డులో సనావుల్లా కాంప్లెక్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 12X30 కొలతలు గల 3 షాపులు/ 1st ఫ్లోర్‌లో 24X30 కొ॥ షాపులు అద్దెకు కలవు. ✆ 98480 80425.

బందరురోడ్డు, లబ్బీపేట గేట్‌వే హోటల్ ఎదురు, హీరోమోటార్స్ సందు #39-14-7 E/F, 2వ ఫ్లోర్‌లో 900 S.Ft. అద్దెకు. VJA. ✆ 99496 71496.

నూతనముగా నిర్మించి సిద్ధంగా ఉన్న ఐదు 2 B/R అపార్ట్‌మెంట్స్ భవనము కారు పార్కింగ్ & 100% వాస్తుతో కంపెనీలకు/ గెస్ట్‌హౌస్/ రెసిడెన్షియల్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర. Opp. VJA ఎయిర్‌పోర్ట్, సాయిశ్రీనివాసనగర్, FCI గోడౌన్స్ రోడ్డు, కేసరపల్లి, మేధాటవర్స్ వెనుక. ✆ 82972 47777, 95533 37112.

4050 S.Ft (2600 + 1450 S.Ft) for M.G Road, 3rd Flr, Kirtilal Jewellers Building. ✆ 99122 78448, 98490 84429.

Near Kanuru V.R. Siddh Engg. College GF, FF, SF, 2 B/R 5 Flats available for Offices, Computer/ Coaching Centres. ✆ 82473 17354.

3300 Sft G+2 Building for Rent at Srinagar Colony, SNPuram, VJA, Hospitals/ Schools/ Offices. Mob: 7382126529.

Tolet For Office 1st Floor 500 S.Ft at Durgaiah Street, Kaleswara Rao Road Cross, Cont: ✆ 92464 74765.

1 టౌన్ ఐరన్‌సెంటర్ మెయిన్ బజార్ D.No: 11-25-236, పైన 1st ఫ్లోర్ వెడల్పు 10 అ॥ పొడుగు 27 అ॥ ఆఫీసు గోడౌన్/షాపు. ✆ 92476 33610.

సూర్యారావుపేట గోవిందరాజులు నాయుడు వీధి, సూర్యనారాయణ వీధి, కార్నర్ E/F 2వ ఫ్లోర్ 10x12 4 రూమ్స్ W/T, ఆఫీసు S/F, 7x16 షాపు అద్దెకు. ✆ 99486 11907.

సూర్యారావుపేట, ఏలూరురోడ్డు కొత్తవంతెన సెంటర్ ఆంజనేయస్వామి గుడివద్ద బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బిల్డింగ్ 4వ ఫ్లోర్ 1500 చ.అ. లిఫ్ట్ సౌ. ✆ 98485 06060.

VJA భవానీపురం ఐరన్‌యార్డ్‌లో షాపు నెం. 229 (2800 చ॥అ॥) 3 ఫేస్ కరెంటు గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్ / షాపు / గోడౌన్ / ఆఫీసులకు అద్దెకు. ✆ 98481 84422.

గవర్నర్‌పేట ఆంధ్రా హాస్పటల్ దగ్గర మహేశ్వరి ప్యాలెస్ నందు 3500 S.Ft. (3rd ఫ్లోర్) మరియు 1 BHK అద్దెకు కలదు. ✆ 97036 12799.

పటమట స్వీట్ మ్యాజిక్ Opp. 100 Ft. రోడ్‌లో షాపులకు, Officeలకు, ATMలకు అద్దెకు కలదు. ✆ 95739 41976, 93469 60054.

విజయవాడకు 35 K.M.దూరంలో 15000 S.Ft. Godowns కలవు. Four Way ప్రక్కన S.Ft. Rate 6/- Only Call: 77995 77999.

భవానీపురం, స్వాతి థియేటర్ ప్రక్కన NH 65 ఆనుకొని 1,400 S.Ft గోడౌను అద్దెకు కలదు. సంప్ర॥ 7 PM to 9 PM. ✆ 94908 49198.

శ్రీనివాస్‌నగర్ బ్యాంక్ కాలనీలో 6వ రోడ్డు ఉ.ప. 2 రోడ్ల కార్నర్‌లో 2700 అ. స్థలంలో షెడ్ స్థలం అ. 15/- చొ. అన్ని కమర్షియల్స్‌కు అద్దెకు. ✆ 92908 05154.

కృష్ణలంక సబ్‌వేదగ్గర గుండు కోటయ్య వీధిలో 41-12-4 FFలో 1000 అ. A/C BRH 3 టాయిలెట్స్ కార్ పార్కింగ్‌తో ఉద్యోగులు ఆఫీసులు గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 92908 05154.

VJA, గవర్నరుపేట, కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు మారుతీ స్పేర్స్ షాపు పైన, 1350 చ॥అ॥ (సెకండ్ ఫ్లోర్) లిఫ్ట్, సెల్లార్ పార్కింగ్‌తో ఆఫీసులకు అద్దెకు. ✆ 98481 59454.

పటమట, సోనోవిజన్ ప్రక్కన 3000 S.Ft 4th ఫ్లోర్, లిఫ్ట్ & కార్, బైక్‌ల పార్కింగ్‌తో కమర్షియల్‌కు అద్దెకు కలదు. ✆ 94919 60302.

ఆటోనగర్ 100 అ॥ రోడ్డు సాయి హోటల్ ప్రక్కన 1500 Sq.Ft. గల 1st ఫ్లోర్ ఆఫీస్, గోడమ్స్, బ్యాంకులకు అద్దెకు ✆ 94412 44779, 99897 80541.

సూర్యారావుపేట డోర్నకల్ రోడ్డులో 320 Sq.Yd. గల గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీస్/ గోడౌన్/ హాస్పటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 94947 95433.

ఏలూరు మెయిన్ బజార్‌లో రోడ్ ఫేస్ 42 అడుగులతో G+3 బిల్డింగ్ మాల్స్, షోరూంలకు అద్దె/లీజ్‌కు కలదు. Cont: 74166 67816.

గొల్లపూడి నల్లకుంట NH-9 ఫేసింగ్‌తో గ్రౌండ్ ఫ్లోర్+1st ఫ్లోర్ 7200 Sq.Ft, ఆఫీసులకు, గోడౌన్స్‌కు అద్దెకు/లీజుకు ఇవ్వబడును. ✆ 83749 85819.

కామయ్యతోపు నాగార్జున హాస్పటల్ దగ్గర ఇండిపెండెంట్ హౌస్ ఫస్ట్‌ఫ్లోర్‌లో 1850 S.Ft గల 2 B/R ఆఫీసులకు కూడా అద్దెకు కలదు. ✆ 98492 18682.

భవానీపురం నియర్ బాజీబాబా మందిర్ దగ్గర 3550 S.Ft గ్రౌండ్‌ఫ్లోర్ గోడౌన్ అద్దెకు. ✆ 94406 71701. mohan-vamsee6@gmail.com.

బీసెంట్‌రోడ్డు, పెద్దిబొట్లువారి వీధిలో షాపులు అద్దెకు ఇవ్వబడును. ★ వేల్పూరులో 50 సెంట్లు విడిగా గానీ, మొత్తంగా గానీ అమ్మకం. ✆ 99490 12689.

WANTED

Delhi Global Schools CBSE International Schools కొరకు 15000 నుండి 25,000 Sft బిల్డింగ్స్ అద్దెకు కావలెను. టీచర్లు, పిఆర్‌ఓలు, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. delhiglobalschools@gmail.com, ✆ 8121780333

25000 to 35000 చ.అ.ల బిల్డింగ్స్ అద్దెకు కావలెను

ప్రముఖ కాలేజీ హాస్టల్ కొరకు విజయవాడలో పోరంకి, కంకిపాడు, నిడమానూరు, కేసరపల్లి, కుంచనపల్లి పరిసర ప్రాంతాలలో అద్దెకు కావలెను

95 81 30 60 60
9581944 001 / 005 / 009

REPAIRS

A.Ramakanth Ex. LG సర్వీస్ ఇంజనీర్ అన్ని కంపెనీల T.V.లు, ఫ్రిజ్, A/C, మైక్రోఓవెన్స్, వాషింగ్ మెషీన్స్ మీ ఇంటి వద్దనే రిపేరు చేయబడును. పాత LCD, LED, T.V.లు అమ్మబడును, కొనబడును. ✆ 98854 52939.



శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

జ్యూస్ పాయింట్‌కు టిఫిన్ పాయింట్‌కు ఉపయోగపడు క్లోజింగ్ డోర్స్ గల స్టీల్ కౌంటర్ అమ్మబడును. Ph: ✆ 83280 84484.



Data Process Associates (US-MNC)- Good Typing Kills (25WPM), Reading & Writing (Telugu, English). Walk-in Venue: PB Siddhartha Degree College (Moghalrajapuram), 2nd Jan 2018 (9 Am). 70133 38211 / 90591 44609

Marketing/ Sales Executives Fresher/ Experienced. Qly: Degree/ P.G. Salary+ Incentives+ Allowances. Experienced in Aqua Preferrable. VTSRN Systems Pvt. Ltd. VJA. ✆ 78933 18029.

Software Company Required ★ IT Recruiters -3 ★ Office boy-1 ★ Driver -1 ★ DTP Operators -2, Contact: ✆ 95432 34444

Bachpan Play School Required Counciller with Exp : and Good Communication Skills ✆ 78427 35588, 88869 59595.

మచిలీపట్నంలోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన బ్రాంచి మేనేజర్, మార్కెటింగ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 95059 35873, 91827 57935.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు. "

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ నందు 10 సం॥ అనుభవం కలిగినవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 81849 59999.

సూపర్‌వైజర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద లైట్ వెహికిల్స్ (కార్స్) మెయింటెనెన్స్ చూసుకొనుటకు అనుభవం గలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

కారు డ్రైవర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద పనిచేయుటకు మంచి నడవడిక + LMV లైసెన్స్ + బాడ్జి కలిగిన డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

అమరావతి డిజిటల్స్ సింగ్‌నగర్ నందు అనుభవం గల Flex డిజైనర్ అర్జంటుగా కావలెను. ✆ 83098 44408, 99595 11888.

VJA ఆటోనగర్ ఫుడ్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్ నందు Tally నాలెడ్జి అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ✆ 98487 08484.

ఆర్యవైశ్యుల ఇంటిలో వంట మరియు ఇంటి పనులలో సహాయము చేయటానికి వైశ్యులు లేదా బ్రాహ్మణ స్త్రీలు కావలెను. ✆ 92464 12506.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

ఆటోనగర్‌లో ప్రముఖ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో లారీలు మెయింటినెన్స్ చూసుకొనుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్, ఇంఛార్జెస్, అకౌంటెంట్ కావలెను. ✆ 94412 48660.

Commercial Flat for Sale. M.G. Road, Near Sweet Magic, beside Adhikar Hotel Apartment, Royal Arcade 1st Floor, Area 1750 Sq.Ft. Cont: 90322 22266.

Work from Home are you looking for PartTime Job. bbcpro.com ✆ 70957 80343, 72880 52346.

Urgent Walk in for SSC, Inter, B.Sc, M.Sc (Fresh & Exp) for Production, QC & QA Alekhya Drugs, IDA Kondapalli. ✆ 81433 30009.

Wanted Counsellors/ Telecallers with good communication skills & Degree for a Leading Education Group at VJA. ✆ 62816 63743.

Wanted Computer Hardware Engineers (Fresh/ Exp) Female Front office/ Accounts & Male field executive - VLMS IT Solution company/ www.vlms.in, VJA Bhavanipuram. ✆ 9701227778/ 9032908558.

Primary Lady Teachers 1st to 5th in Hindi, English, EVS & Study Hrs., PRO's. M.K. Gandhi School, Labbipet, MG Road. ✆ 85199 51666.

Lady Computer Operator Required for a reputed Surgical Shop in Vijayawada. ✆ 92466 41899.

Upto 15,000/- Salary for Sales Executives, 1 Year Exp. Degree, P.G., Required for Surgical Shop. Suryaraopet, VJA. ✆ 92466 41899.

Wanted Brahmin Cook for Catring Purpose in Hyderabad Contact: 8074230130// 9160717322.

Required Sales Officers in one of the Corporate Bank. Qly: 10th to Degree. Two Wheeler must. ✆ 98497 81299, 86393 22357.

Required Web Designer/ Developer for MNC with 2-3 Yrs Exp. Knowledge of PHP/ HTML/ Photoshop is Must. Mail Resume: industrylots@yahoo.com

విజయవాడలో పేరున్న కంపెనీలో అధిక ఆదాయం F/P జాబ్ చేసే వారు రిటైర్డ్ అయిన వారు, LIC, చిట్ ఫండ్స్, పోస్టల్, రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వారు కావలెను. G.M. 77029 27345.

LIC of Indiaలో Agent / Advisors కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ & జీతం 6000/-. Housing & Vehicle Loan కలదు. ✆ 98855 53277.

హోల్‌సేల్ క్లాత్ షాపునందు పనిచేయుటకు హెల్పర్స్ లేడీస్/ జంట్స్ అనుభవముగల సేల్స్‌మెన్స్/ మార్కెటింగ్/ లైన్‌మెన్స్, కావలెను. జీతం: 10,000, ✆ 98661 01185.

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు మంచి చురుకైన, అందమైన లేడీ రిసెప్షనిస్టులు 20 మంది OC/ BCలు మాత్రమే వెంటనే కావలెను. మంచి జీతం కలదు. వయస్సు: 20-30 సం॥ ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

హైదరాబాద్‌లో అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు, బేబీకేర్ చిన్న పిల్లలను చూచుకొనుటకు కేర్ టేకర్స్/ ఆయామ్మలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం: 12000/- నుండి 15000/- వరకు. Age: 25-35 Yrs., 1 సం॥ Exp. కల్గి ఉండాలి. కూకట్‌పల్లి ✆ 9963489661/ 9966568882.

రియల్ ఎస్టేట్ ఆఫీసులో పనిచేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ ✆ 97050 60999.

వన్‌టౌన్ వస్త్రలత హోల్‌సేల్ బట్టల షాపునందు హెల్పర్లుగా పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. సంప్రదించండి. ✆ 98480 54962.

ప్రింటింగ్ కంపెనీలో కొరల్‌డ్రా, ఫోటోషాప్‌లో డిజైనర్స్, ఫ్లెక్స్‌మిషన్ ఆపరేటర్స్ & హెల్పర్స్ కావలెను. ✆ 99123 41915, 76598 29999.

కైకలూరు

ఆత్మగౌరవ దీక్షల్లో మంచినీటి పథకాల శుద్ధి

గోపవరం(కైకలూరు), న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, తెదేపా నాయకులు మంచినీటి పథకాల వద్ద శుభ్రం చేశారు. గోపవరం, కైకలూరు, చటాకాయ, పల్లెవాడ, రాచపట్నం, ఆచవరం తదితర గ్రామాల్లో మంచినీటి పథకాల వద్ద పిచ్చిమొక్కలు పీకి పరిసరాలను శుభ్రం చేశారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించారు. ఫిల్టర్ బెడ్ల లోని వ్యర్థాలను తొలగించారు. ఎంపీడీవో ఆర్.దివాకర్, ఈవోపీఆర్డీ అరుణ్‌కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో పాటు తెదేపా నాయకులు వీరాబత్తిన సుధ, ఎంపీటీసీ సభ్యులు డోకల శ్రీనివాసరావు, అడుసుమల్లి రమాదేవి, సర్పంచులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన సదస్సు

ముదినేపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఛైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆ సంస్థ లింక్ వర్కరు జె.చంద్రావతి పాల్గొని హెచ్‌ఐవీ, దాని వ్యాప్తి గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు.. కనుమరుగు!

★ కాగితాల్లోనే చింతల చెరువు ★ జోరుగా అక్రమ నిర్మాణాలు

★ కబ్జాలో 3.37 ఎకరాలు ★ తెలియదంటున్న అధికారులు

కొన్నేళ్లుగా జిల్లాలో భూమి ధరలు రెక్కలు వచ్చాయి. ప్రధాన కేంద్రాలు, రహదారుల పక్కన ఉన్న స్థలాల రేట్లు మరింతగా పెరిగాయి. ఎక్కడా ఓ సెంటు భూమిని కూడా ఎవరూ వదలడం లేదు. వారి స్థలాలకు తోడు పక్కనే ఉన్న డ్రైనేజీ, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పుంత, పోరంబోకు స్థలాలూ ఆక్రమించుకుంటున్నారు. వాటిని పరిరక్షించాల్సిన అధికారులు ముడుపులు మత్తులో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు, నాయకులే భక్షకులుగా మారుతున్నారు. దీంతో ఆ భూముల వివరాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.

ముదినేపల్లి, న్యూస్‌టుడే

ముదినేపల్లి మండలంలోని చేవూరు రెవెన్యూ పరిధిలోని శ్రీహరిపురంలో గతంలో ఆర్‌ఎస్ నంబరు 126లో 3.37 ఎకరాల విస్తీర్ణంలో చింతలచెరువు ఉంది. కాలక్రమంలో అందులో ఆలయాలు, బడులు, పంచాయతీ కార్యాలయం నిర్మాణంతో పాటు పలువురు ఆక్రమించి నివాసాలు, దుకాణ సముదాయాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ సెంటు దాదాపు రూ.10 లక్షల వరకు ఉండటంతో సుమారు రూ.5 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం మాయమైంది. దీంతో చెరువు రూపే మారిపోయి పూర్తిగా కనుమరుగైపోయింది. పంచాయతీ, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఆ తర్వాత ఉన్న స్థలాల్లో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి గతంలో పంచాయతీ ఆమోదించింది. ఇటీవల ప్రతిపక్ష పార్టీకి చెందిన మండల స్థాయి నాయకుడు, ఓ ప్రజాప్రతినిధి భర్త అందులో భారీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనిపై ఫిర్యాదులు వెళ్లినా అధికారులు ముడుపుల మత్తులో కన్నెత్తి చూడలేదు. అది ఇప్పుడు శ్లాబు దశ కూడా దాటిపోయింది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆక్రమించి దుకాణాలు నిర్మించుకుని రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు అద్దెకు ఇచ్చుకుంటున్నారు.



చింతలచెరువు స్థలంలో కొనసాగుతున్న నిర్మాణం

రెవెన్యూ, పంచాయతీరాజ్ తీరే వేరు..

రెవెన్యూ రికార్డులు ప్రకారం చింతల చెరువు విస్తీర్ణం, మ్యాప్‌లు స్పష్టంగా ఉన్నా ఆ శాఖ అధికారులు మాత్రం పంచాయతీ చెరువులు పంచాయతీరాజ్ పరిధిలోనే ఉంటాయని, వాటి సంరక్షణ తమ పని కాదని, అందులో నిర్మాణాలు చేపట్టినా తామేమీ చేయలేమని తప్పించుకుంటున్నారు. మరో పక్క పంచాయతీ అధికారులు మాత్రం అసలు చింతల చెరువు పంచాయతీకి అప్పగించినట్లు ఎక్కడా తీర్మానాలు, ఆధారాలు లేవంటున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులను అడిగినా సరైన సమాధానం లేదని, కనీసం దాని ఆధారాలు కూడా ఇవ్వనందున తామేమీ చేయలేకపోతున్నామని పంచాయతీరాజ్ యంత్రాంగం పేర్కొంటోంది. ప్రభుత్వ భూమి పరిరక్షణపై ఈ రెండు శాఖలకు ఉన్న చిత్తశుద్ధిని ఈ విషయం తేటతెల్లం చేస్తోంది.

పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఏమన్నారంటే..

చింతల చెరువును పంచాయతీకి అప్పగించినట్లు ఎక్కడా ఆధారాలు లేవు. భవన నిర్మాణం ప్రారంభించినప్పుడు నేను లేను. ఆర్‌అండ్‌బీ స్థలాల్లో నిర్మించిన వాటికి నోటీసులు ఇచ్చాను. గతంలో చింతల చెరువులో.. ఇప్పుడు నిర్మాణం చేస్తున్న స్థలంలో అంగన్‌వాడీ భవనం నిర్మించాలనుకున్నా పంచాయతీలో మాత్రం తీర్మానం చేయలేదు. గతంలో మండల స్థాయి రెవెన్యూ అధికారులను సైతం చింతలచెరువు వివరాలు ఇవ్వాలని, పంచాయతీకి ఇచ్చినట్లు ఆధారాలు ఇవ్వాలని కోరినా వారెవరూ స్పందించలేదు.

అవినీతికే పట్టం..

ఇక్కడ పనిచేయాలంటే అవినీతిని ప్రోత్సహించే అధికారులు మాత్రమే ఉండాల్సిన రోజులు వచ్చాయి. నీతి, నిజాయతీగా అధికారులు పనిచేయాలనుకుంటే బదిలీలు, దీర్ఘకాలిక సెలవుల మీద వెళ్లిపోవాల్సి వస్తోంది. మండలంలో నిజాయతీ, పనిపై శ్రద్ధ ఉంటే విధులు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ముదినేపల్లి మండలానికి ప్రత్యేకాధికారిగా నియమితులైన డ్వామా పీడీ వెంకటేశ్ పనిచేసిన మూడు వారాలు మండలాన్ని కొంత వరకు గాడిలో పెట్టారు. సమయపాలన పాటించని అధికారులను సైతం ఆయన వదల్లేదు. దీంతో అప్పుడు అధికారులు సైతం ఉరుకులు, పరుగులు పెట్టి ఆకర్షణీయ గ్రామాలకు వెళ్లారు. మూడు వారాల్లోనే ఆయనను ముసునూరు మండల ప్రత్యేకాధికారిగా పంపించి మత్స్యశాఖ జేడీని ముదినేపల్లి మండలానికి నియమించారు. శ్రీహరిపురం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కేవలం నెలల వ్యవధిలోనే దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోయారు. గతంలో శ్రీహరిపురం పంచాయతీకి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా పనిచేసిన చిగురుకోట కార్యదర్శి రామకృష్ణనే మళ్లీ ఇన్‌ఛార్జిగా నియమించారు. గతంలో చింతలచెరువులో అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేయాలనుకున్నది ఈయన హయాంలోనే. పవన్ దీర్ఘకాలిక సెలవు, ప్రత్యేక అధికారి బదిలీపై భిన్నకథనాలు వినిపిస్తున్నాయి.

పంచాయతీ పరిధిలోనే..

- బి.ఏడుకొండలు, వీఆర్వో, శ్రీహరిపురం



గ్రామంలో 3.37 ఎకరాల చింతలచెరువు ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉంది. గ్రామంలోని పంచాయతీ చెరువుల బాధ్యత పంచాయతీదే.. చింతల చెరువులో పక్కా భవన నిర్మాణం జరుగుతోందని మాకు సమాచారం అందింది. పంచాయతీ పరిధిలో ఉండటంతో ఆ అధికారులే నోటీసులు ఇచ్చి నిర్మాణ పని జరగకుండా చూడాలి.

వెంటనే పరిశీలించి చర్యలు

-ఆర్.విక్టర్, డీఎల్పీవో, గుడివాడ



ఎంతటి వారైనా పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎవరూ పంచాయతీ ఆస్తుల్లో ఎటువంటి పక్కా భవనాలు నిర్మాణాలు చేయకూడదు. వెంటనే పరిశీలించి అక్రమ కట్టడాలు చేపడితే నిలుపుదల చేయించి, వారిపై తగు చర్యలు తీసుకుంటాం. ఇందులో మాత్రం ఎవర్నీ ఉపేక్షించేది లేదు.

ముగిసిన సాధికార మిత్రల శిక్షణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సాధికార మిత్రలు వారధిలా కీలకంగా సమర్థవంతంగా పని చేయాలని జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకల్యాణి తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో గతనాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎంపీపీ పోసిన కుమారి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన సాధికార మిత్రలు క్రమశిక్షణతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. సాధికార మిత్రలు శిక్షణలో నేర్చుకున్న అంశాలతో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చే ఫలాలు అందిందీ, లేనిదీ తెలుసుకోవాలన్నారు. ఇందులో వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త ఎం.విజేత, తెలుగురైతు చలసాని జగన్మోహన్‌రావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని సముపార్జన చేసుకోండి




విద్యార్థుల ప్రయోగాన్ని పరిశీలిస్తున్న హెచ్‌ఎం పవన్‌కుమార్

మండవల్లి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే విజ్ఞానాన్ని సముపార్జన చేసుకుని ముందుకు సాగాలని మండవల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పవన్‌కుమార్ తెలిపారు. స్థానిక పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన విషయ ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొని తమ చిట్టిబుర్రలతో అనేక విజ్ఞానదాయక వస్తువులను తయారుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. నూతన పరిశోధనలకు విద్యార్థి దశ నుంచే సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఇందులో లోకుమూడికి చెందిన పి.శ్రీనివాసరావు మొదటిస్థానం, మండవల్లికి చెందిన వి.అనీల్, కె.బన్ని రెండోస్థానం, కానుకొల్లుకు చెందిన ఛైతన్య మూడోస్థానం, పెరికెగూడేనికి చెందిన పి.కావ్య, పావని నాలుగో స్థానం సాధించినట్లు వివరించారు.

నేడు చిగురుకోటలో ఉచిత కంటి వైద్యశిబిరం

చిగురుకోట (ముదినేపల్లి), న్యూస్‌టుడే: చిగురుకోట శివారు నరసన్నపాలెం సామాజిక భవనం వద్ద ఆదివారం ఉదయం తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ముదినేపల్లి ఎస్.విజన్ కంటివైద్యశాల వారితో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో వైద్యులు శివరామకృష్ణ, సతీశ్, జగదీశ్‌లు పాల్గొని ఉదయం నుంచి ఉచిత నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. చిగురుకోట, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు.

'దోషులను గుర్తించి చర్యలు తీసుకోవాలి'



రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కైకలూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో హత్యకు గురైన మౌజన్ ఆత్మకు శాంతి కలగాలని, హత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ముస్లిం పెద్దలు డిమాండ్ చేశారు. స్థానిక చిన్న, పెద్ద మసీదుల ఆధ్వర్యంలో శనివారం మౌజన్ ఎస్‌కే ఫరూక్ హత్యకు నిరసనగా నల్లరిబ్బన్లు ధరించి శాంతి ర్యాలీ చేశారు. మసీదుల నుంచి ర్యాలీగా వచ్చిన ముస్లింలు రెవెన్యూ కార్యాలయం వద్ద కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదులో హత్య చేయడం, పవిత్రమైన ఖురాన్‌ను తగులపెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దోషులను కఠినంగా శిక్షించి, మరోమారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా మసీదుల కమిటీల పెద్దలు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సేవాదృక్పథం అవసరం

మండవల్లి, న్యూస్‌టుడే: సేవాభావాన్ని పెంపొందించుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలని వికాశ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ టి.వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని కొవ్వాడలంక, పులపర్రు, లింగాల గ్రామాల్లో కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో పలు సేవా కార్యాక్రమాలను నిర్వహిస్తున్నారు. కొవ్వాడలంకలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం బాగుంటేనే అందులో ప్రజలంతా సుఖంగా ఉంటారని వివరించారు. ప్రపంచంలో ఏ దేశానికీ లేని విశిష్టమైన సేవా దృక్పథం ఒక్క భారతదేశానికే ఉందన్నారు. దాని ఔన్నత్యాన్ని చాటేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు పాల్గొని మంచినీటి చెరువు గట్టుపై ఉన్న చెత్తాచెదారాన్ని, పిచ్చిమొక్కలు, తుప్పలను తొలగించారు. గట్టుపై అవకాశం ఉన్న చోట మొక్కలను నాటారు. మరుగుదొడ్లపై సర్వేను నిర్వహించి ప్రతి ఒక్కరూ వాడుకోవాలని అవగాహన కల్పించారు. శిరస్త్రాణం తప్పక ధరించాలని చైతన్యపరిచారు. అధ్యాపకులు రవి, తీమోతి, నాగరాజు, సురేశ్‌కుమార్, శ్యామ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కొవ్వాడలంకలో మొక్కలను నాటుతున్న వికాశ్ కళాశాల విద్యార్థులు

కైకలూరు

1న వరాహపట్నంలో మంత్రి కామినేని

కైకలూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే, వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ జనవరి 1న వరాహపట్నంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన వ్యక్తిగత సహాయకుడు సత్యనారాయణరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకే గ్రామంలో ఉండి, అక్కడి నుంచి విజయవాడ వెళతారని చెప్పారు.

పండగ వాతావరణంలో జన్మభూమి గ్రామసభలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలు పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపీపీ పోసిన కుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం జన్మభూమి గ్రామసభలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామసభతో పాటు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు వంటివి నిర్వహించి జన్మభూమిలో వారికి బహుమతులు పంపిణీ చేయాలన్నారు. అలాగే ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఎంపీడీవో కె.మణికుమార్ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు, గత మూడేళ్ల ప్రభుత్వ పాలన వంటి ప్రధాన అంశాలు జన్మభూమిలో నిర్వహించాలన్నారు. రికార్డు పరంగా ఇంకా నివేదికలు ఇవ్వాల్సిన వారు వెంటనే ఇవ్వాలని, ఏ రోజు వచ్చిన దరఖాస్తులు ఆ రోజే వెంటనే ఆన్‌లైన్ చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకల్యాణి, తహసీల్దారు ఎం.సూర్యారావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

కలిదిండి: సమాజాభివృద్ధి, కుటుంబ పురోగతి కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చడానికి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు అందరూ కృషి చేయాలని ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో 'జన్మభూమి-మీఊరు' కార్యక్రమంపై శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జన్మభూమిలో ప్రధానంగా సమాజ వికాసం, కుటుంబ వికాసం అజెండాగా నిర్వహించనున్నట్లు చెప్పారు. సమాజ వికాసానికి 10 రకాల సేవలు, కుటుంబ వికాసానికి 15 రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. రెండు బృందాలుగా అధికారులు సభల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రతి బృందంలోనూ అన్ని శాఖల అధికారులు ఉండాలన్నారు. ఎంపీడీవో ఆంజనేయులు, ఉప ఎంపీపీ చన్నంశెట్టి శ్రావణి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



కలిదిండిలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి అశోక్‌కుమార్

జన్మభూమి షెడ్యూల్ విడుదల

మండవల్లి: సమస్యల పరిష్కారం వేదికగా నిర్వహించే జన్మభూమి సభల నిర్వహణకు అధికారులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. జనవరి 2 నుంచి 12 వరకు వివిధ గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి షెడ్యూలపై అధికారులు కసరత్తు చేసి మంత్రి కామినేని, ఎంపీ మాగంటి బాబుల దృష్టికి తీసుకువెళ్లి తుది జాబితాను విడుదల చేశారు. ఇందులో జనవరి 2న ఉనికిలి, మండవల్లి, కానుకొల్లు, 3న లోకుమూడి, చింతపాడు, కొవ్వాడలంక, 4న శింగనపూడి, మోఖాశకల్వపూడి, గన్నవరం, 5న పులపర్రు, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు, 6న ఇంగిలిపాకలంక, నందిగామలంక, పెనుమాకలంక, 7న పెరికెగూడెం, పుట్లచెరువు, చింతలపూడి, 8న భైరవపట్నం, అప్పాపురం, అయ్యవారిరుద్రవరం, 9న చావలిపాడు, ప్రతిపాడు, మూడతాళ్లపాడు, 10 అల్లీనగరం, లింగాల, కొర్లపాడు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

కైకలూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 2 నుంచి 11 వరకు 'జన్మభూమి - మాఊరు' గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.దివాకర్ శనివారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, సామాజిక భవనాల్లో ఈ సభలను నిర్వహిస్తున్నామన్నారు. 2న ఉదయం 9 నుంచి 12 గంటల వరకు వేమవరప్పాడు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు తామరకొల్లు, 3న చటాకాయ, వద్దర్లపాడు, గోనెపాడు గ్రామాల్లో, 4న దొడ్డిపట్ల, రామవరం, నర్సాయిపాలెం, 5న ఆటపాక, కైకలూరు, 6న వింజరం, శ్యామలాంబపురం, 7న ఆచవరం, గోపవరం, 8న రాచపట్నం, వరాహపట్నం, భుజబలపట్నం, 9న కొట్టాడ, పెంచికలమర్రు, పల్లెవాడ, 10న శృంగవరప్పాడు, గుమ్మళ్లపాడు, పందిరిపల్లిగూడెం, ఆలపాడు, 11న సీతనపల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం, పశు వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు.

నేడు రెవెన్యూ గ్రామసభలు

కలిదిండి: 2015లో తయారు చేసిన నిషిద్ధ భూముల జాబితాలో చోటుచేసుకున్న తప్పులు, పొరపాట్లను సవరించే దిశగా సర్వే నంబర్లు, విస్తీర్ణాలు తదితర అంశాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలు స్వీకరించేందుకు మండలంలోని 14 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 23 గ్రామాల్లో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు వెన్నెల శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనరు ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఈ సభలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సభల్లో మండలం మొత్తం 44 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలకు విధిగా రసీదు ఇచ్చామని చెప్పారు. అభ్యంతరాలను పరిశీలించి నిబంధనలకు లోబడి పరిష్కరిస్తారన్నారు. తుది జాబితాను 31న అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురిస్తామని తహసీల్దార్ వివరించారు. సూపరింటెండెంట్ ఎమిలికుమారి, ఆర్ఐ రత్నకుమారి, వీఆర్వోలు వీర్రాజు, శ్రీనివాసరావు, భారతి, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడులు

గొనేపాడు (కైకలూరు), న్యూస్‌టుడే: మండలంలోని పల్లెవాడ, గొనేపాడు గ్రామాల్లో శనివారం సిబ్బందితో కలిసి దాడులు చేసినట్లు రూరల్ ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. పల్లెవాడ, గొనేపాడు గ్రామాల్లో జరిపిన ఈ దాడుల్లో ఆరుగురు జూదరులు, రూ.1050 నగదు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. పండగల సందర్భంగా పేకాట, కోడిపందేల వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో ఆటో ద్వారా గ్రామాల్లో ప్రచారం చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

కలిదిండి: నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని జూదాలు నిర్వహిస్తే సహించేది లేదని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రెండ్రోజులుగా పేకాట శిబిరాలపై మెరుపు దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కాళ్లపాలెం శివారు చింతలమర్రులో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ.29 వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎస్ఆర్పీఅగ్రహారంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై చేసిన దాడిలో 15 మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 32 వేలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వివరించారు.

కైకలూరు వీఆర్వో పాయేసుపై కేసు

ఆలపాడు(కైకలూరు), న్యూస్‌టుడే: వీఆర్వో గుర్రం పాయేసు శిస్తువసూళ్లలో అక్రమాలకు పాల్పడిన సంఘటనపై తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ ఫిర్యాదుపై శనివారం కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. గ్రామానికి 2016లో వీఆర్వోగా పని చేసిన పాయేసు రైతుల వద్ద నుంచి వసూలు చేసిన నీటితీరువా శిస్తు వసూళ్లలో అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. రైతులు వల్లూరిపల్లి రామకృష్ణ, విజయ అరుణ, చేకూరి విజయసుందరిల ఫిర్యాదు మేరకు ఆర్ఐ శ్రీనివాసరావు విచారణలో రైతుల వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేసి ప్రభుత్వానికి తక్కువ జమ చేసినట్లు విచారణలో తెలిందన్నారు. దీనిపై తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ లక్ష్మి, విద్యార్థులు

మూలలంక (కలిదిండి), న్యూస్‌టుడే: మారుమూల గ్రామాల్లో తరచూ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా మంచి సేవలు అందుతాయని ఎంపీపీ బండి లక్ష్మి, సర్పంచి చింతపల్లి చంద్రరావు శనివారం తెలిపారు. మండలంలోని మూలలంక అను ఆంగ్ల మాధ్యమం హైస్కూల్‌లో చెన్నై శ్రీరామ్ ఫౌండేషన్, విజయవాడ సైకోహెల్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం ఎస్వీ రాఘవయ్య, కె.కోటేశ్వరరావు నేతృత్వంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యుల పర్యవేక్షణలో 500 మంది చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ రీజనల్ అధికారి మాట్లాడుతూ చిన్నారుల్లో కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, తగిన చికిత్స చేయించడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూదాలతో జీవితాలు నాశనం : సీఐ

సింగరాయపాలెం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలను ఆనందంతో అందరితో కలిసి జరుపుకోవాలని, అనవసరంగా జూదాలు ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని గుడివాడ రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సింగరాయపాలెం, వణుదుర్రు, గురజ గ్రామాల్లో శనివారం సాయంత్రం గ్రామస్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ పండగను పండగలానే నిర్వహించుకోవాలని, ఆనవాయితీ, సంప్రదాయాల పేరిట కోడిపందేలు, పేకాట ఆడి గ్రామంలో, కుటంబంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దన్నారు. పండగ పేరుతో జూదాలు ఆడి ఏడాదంతా ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఇందులో ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే జూదాన్ని అడ్డుకోవడానికి సర్పంచులు సహకరించాలని సీఐ రవికుమార్ కోరారు. మండవల్లి ఠాణాలో శనివారం మండల సర్పంచులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రశాంత గ్రామాల్లో కోడిపందేలు, పేకాట వల్ల కుటుంబాలు ఛిన్నాభిన్నమైపోతున్నాయన్నారు. అందుకే గ్రామాల్లో జరిగే జూదాలపై పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని తెలిపారు. జూదాన్ని అడ్డుకుంటే గ్రామాల్లో శాంతి భద్రతలు సక్రమంగా ఉంటాయన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే సహించేది లేదని మైక్ ప్రచారం చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి వాహనాలు నడిపేవారు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎస్ఐ చంటిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను చేరువ చేసే వారధులవ్వండి



మండవల్లి శిక్షణలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పేదప్రజలకు చేరువ చేసేందుకు సాధికార మిత్రులు వారధులవ్వాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు పేర్కొన్నారు. మండవల్లి స్త్రీశక్తి భవనంలో శనివారం నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెదేపా అధికారం చేపట్టిన తర్వాత 120 పథకాలను ప్రజలకు అందించినట్లు తెలిపారు. ఇందులో 55 శాతం ఆర్థిక సంబంధ పథకాలేనని వివరించారు. ఏపీ విజేత, ఏపీఎం ఎడ్వర్డు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల స్వర్ణకుమారి, తెదేపా నాయకుడు ముళ్లపూడి సత్తిబాబు, సీసీలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

'కులవివక్షతో వ్యవహరించటం సరికాదు'



మాట్లాడుతున్న బాబూరావు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇటీవల పర్యటించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కుల వివక్షతో వ్యవహరించటం సరికాదని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శావా నాగజగన్‌బాబూరావు అన్నారు. ముదినేపల్లిలో శనివారం జిల్లా దళిత సంఘాల కార్యాలయంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్రపతి భార్య, కుమార్తె పర్యటన సందర్భంగా ప్రభుత్వం తగిన విధంగా ప్రొటోకాల్ పాటించలేదని, భద్రత చర్యలు తీసుకోలేదన్నారు. ఆ వ్యవహారంపై పార్లమెంటు స్పందించి విచారణ కమిటీని నియమించాలని కోరారు. ఇందులో మాదిగ దండోరా నియోజకవర్గ అధ్యక్షుడు యేసుపోగు దానియేలు, నియోజకవర్గ ముస్లిం మైనార్టీస్ అధ్యక్షులు షేక్ గౌసు, జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్, ముత్యాల రాంబాబు, దాకరపు నాగరాజు, పల్లెం ఏసుపాదం, భూపతి ప్రసాద్‌రావు, దివి మోజేశ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో గ్రీటింగ్ కార్డులు

ఉపాధ్యాయిని కృషితో రూపొందిస్తున్న విద్యార్థులు


గ్రీటింగులు తయారు చేస్తున్న విద్యార్థులు

చిగురుకోట (ముదినేపల్లి), న్యూస్‌టుడే: సృజనాత్మకతో వ్యర్థాలతో అందమైన వస్తువులు ఆకట్టుకునేలా తయారు చేయవచ్చని నిరూపించారు చిగురుకోట శివారు నరసన్నపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని జె. జయలక్ష్మి పనికిరాని వస్తువులు, వ్యర్థాలతో సులువుగా గ్రీటింగ్ కార్డులు తయారు చేయటంపై అవగాహన కల్పించారు. దీంతో పాఠశాలలోని 24 మంది విద్యార్థులు కాగితాలు, వివిధ రకాల వ్యర్థ పదార్థాలతో అందమైన గ్రీటింగ్ కార్డులను ఉత్సాహంగా తయారు చేస్తున్నారు. రూపాయి ఖర్చు కాకుండా వారు తయారు చేస్తున్న గ్రీటింగ్ కార్డులు అందర్నీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

కైకలూరు: పాఠశాలకు సెలవుల కారణంగా రవీంద్రభారతిలో చిన్నారులు ముందుగానే నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. శనివారం జరిగిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ పాండు రంగారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో చిన్నారుల్లో నూతన ఆలోచనలు, చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, ఎన్నో విజయాలను సొంతం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు కేక్‌ను కత్తిరించి వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సత్యచిత్ర, శ్రీకాంత్, ఐ.మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను చెప్పుకున్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పలు పాఠశాలల్లో, కళాశాలల్లో ఒక రోజు ముందుగానే శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవూరు ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆడుతూ, పాడుతూ చిందులు వేసూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థులు కేకు కట్ చేసి సందడి చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు అందరి ఇళ్లలోనూ నూతన సంవత్సరం వెలుగులు నింపాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండలాధ్యక్షుడు వల్లూరి సత్యనారాయణ, హెచ్‌ఎం కె.కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు బి.గాయత్రి, డి.లావణ్యవల్లి ఎస్‌ఎంఈ సభ్యులు పాల్గొన్నారు.


చేవూరు పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు


నూతన సంవత్సర వేడుకల్లో రవీంద్రభారతి చిన్నారులు

అసంపూర్తిగానే చర్చలు

డెల్టా సుగర్స్ వ్యవహారం

శేరీనరసన్నపాలెం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : డెల్టా చక్కెర కర్మాగారం మూసివేత నేపథ్యంలో తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ కార్మికులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. శనివారం విజయవాడలోని కార్మిక శాఖ ఉప కమిషనర్ సుబ్రహ్మణ్యం వద్ద జరిగిన చర్చలు మరోసారి అసంపూర్తిగానే మిగిలాయి. నవంబర్ చివరి వారం నుంచి రిలే దీక్షలు చేస్తున్న సీఐటీయూ నాయకులు.. ఈ నెల 18న కార్మిక శాఖ కమిషనర్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఆ తర్వాత డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో యాజమాన్యం, కార్మికులతో సంయుక్త సమావేశం నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 20న ఇరు పక్షాలతో సమావేశం నిర్వహించగా.. శాశ్వత, ఎన్‌ఎంఆర్ కార్మికులకు సమానంగా గ్రాట్యుటీ, ఇంక్రిమెంట్, బోనస్ ఎరియర్లు, 12 నెలల నష్ట పరిహారం ఇవ్వాలని కార్మిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. శాశ్వత కార్మికులకు నాలుగు నెలలు, ఎన్‌ఎంఆర్‌లకు రెండు నెలల జీతం పరిహారంగా ఇస్తామని యాజమాన్య ప్రతినిధులు అప్పట్లో చెప్పారు. దీంతో ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. తాజాగా శనివారం కార్మికులు, సీఐటీయూ నాయకులు, ఉప కమిషనర్ వద్దకు వెళ్లారు. యాజమాన్యం గతంలో చెప్పిన దానికే కట్టుబడి ఉన్నట్లుగా వర్తమానం పంపిందని తెలిపినట్లు సమాచారం. ఇదే విషయాన్ని ఉప కమిషనర్.. నాయకులకు వివరించగా.. తాము వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేసి వెనుదిరిగి వచ్చేశారు. అనంతరం గన్నవరంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కలిసి సమస్య పరిష్కరించాల్సిందిగా మరోసారి విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి అబ్దుల్ బారి యాజమాన్యం నిర్ణయాన్ని తప్పుపట్టారు.

గాంధేయవాది రామానుజాచార్యులు మృతి



చిట్టిగూడూరు (గూడూరు), న్యూస్‌టుడే: గూడూరు మండలం చిట్టిగూడూరు గ్రామానికి చెందిన గాంధేయవాది ఎస్‌టీజీ రామానుజాచార్యులు (102) శనివారం మృతి చెందారు. గాంధేయవాదిగా నిరాడంబర జీవితం గడుపుతూ ఆయన ఆదర్శప్రాయంగా నిలిచారు. సుందరకాండ పారాయణం, లలితా సహస్రనామ పారాయణంలో దిట్టగా పేరు గడించారు. చినజీయర్‌స్వామికి సన్నిహితులుగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆధ్యాత్మిక సేవలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఎంతోమంది శిష్యులను తయారు చేశారు. ఈయన ఇద్దరు అన్నదమ్ములు రంగమన్నాచార్యులు, రాజమన్నాచార్యులు ఉన్నత విద్యావేత్తలుగా సేవలు అందించారు. ఎక్కడికైనా వెళ్లాలంటే 100 కిలోమీటర్ల వరకు కూడా కాలినడకనే వెళ్లేవారని, అంతకు మించిన దూరమయినప్పుడు మాత్రమే వాహనాలు ఎక్కేవారని గ్రామస్థులు చెబుతున్నారు. వీరిది గ్రామంలో ప్రముఖ కుటుంబం కావడంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి దాతృత్వం చాటుకుంది. రామానుజాచార్యులకు 11 మంది సంతానం. సర్పంచి వీర్ల కృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు చిలుకోటి గోపాలకృష్ణగోఖలే, పలువురు ప్రముఖులతోపాటు శిష్య బృందం రామానుజాచార్యులు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రూ.5 కోట్లతో గ్రామాల్లో పక్కా రోడ్లు

మండవల్లి, న్యూస్‌టుడే: అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మండవల్లి మండలంలోని ప్రతి గ్రామంలో 2017లో సీసీరోడ్లు పరుగులు పెట్టాయి. కొత్త సంవత్సరాన్ని కొంగొత్తగా ఆహ్వానించేందుకు గ్రామాల్లో రహదారులు ముస్తాబయ్యాయి. ఎన్‌ఆర్జీఎస్, 14వ ఆర్థిక సంఘం మ్యాచింగ్ నిధులతో గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు పెద్దఎత్తున నిధులు మంజూరయ్యాయి. 29 పంచాయతీల్లో సుమారు రూ.5 కోట్ల విలువైన సీసీ రోడ్లను నిర్మించి రికార్డు సృష్టించారు. దీంతోపాటు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు నిధుల నుంచి రూ.కోటిని వెచ్చించారు. మరో రూ.10 కోట్లతో మండలంలోని మోఖాశకల్వపూడి, లోకుమూడి గ్రామాల్లో తారురోడ్లను నిర్మించారు. ఎన్నో ఏళ్లుగా బురదలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు ఊరట లభించింది. గ్రామాల్లోని అభివృద్ధికి రహదారులే కొలమానాలుగా ఈ సంవత్సరం పెద్దఎత్తున సీసీ రోడ్లను నిర్మించారు. పదుల సంఖ్యలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు పోసి వాటి రూపురేఖలను మార్చేశారు. మరికొన్ని నెలల్లో పదవుల నుంచి వైదొలగనున్న గ్రామసర్పంచులకు ఈ ఏడాది నిర్వహించిన రహదారుల నిర్మాణాలు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి.


భైరవపట్నంలో భారీ ఎత్తున నిర్మించిన సీసీరోడ్డు



వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్క్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
బి) డిసెంబరు నుండి జనవరి
సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
సి) చలి కాలం డి) వేసవి కాలము

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి- మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్డినం
సి) బోరాన్ డి) సున్నం

11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా
డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి
7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు



జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బొఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)

ప్రజల మోముల్లో సంతోషం వెల్లివిరియాలి

పోర్టు రోడ్డు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజల మోముల్లో సంతోషం వెల్లివిరియాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ మొవ్వ పార్వతి (పర్వీన్‌బేగం) వార్డుకు సంబంధించిన 2018 క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ప్రజలకు సుభిక్ష పాలన అందించాలనే లక్ష్యంతో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి తామంతా కష్టపడి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ల జగన్నాథ రావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఛైర్మన్ బాబాప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం (తాతయ్య), గొర్రె పాటి గోపీచంద్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, హసీంబేగ్ తదితరులు పాల్గొన్నారు.

పందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు

సుల్తానగరం(పోర్టురోడ్డు): నిబంధనలు అతిక్రమించి గ్రామాల్లో కోడిపందేలు, జూదక్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తాలూకా ఎస్సై కె.శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని సుల్తానగరం, కానూరు తదితర గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ కోడిపందేలు, పేకాట, గుండాట తదితర జూదక్రీడలకు గ్రామాల్లో నిర్వహించినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపుంజులకు కత్తులు కట్టి పోటీలను నిర్వహిస్తే జైలు పాల వ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్సై-2 మధుసూదనరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ శక్తుల నుంచి విద్యారంగాన్ని కాపాడండి'

పోర్టు రోడ్డు, న్యూస్‌టుడే: కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారంగా మార్చాయని, వాటి బారినుంచి విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు పవన్ అన్నారు. పట్టణ పరిధి మల కాపుల్లంలోని కళాశాల బాలుర వసతిగృహంలో ఎస్ఎఫ్ఐ జెండాను శనివారం ఆవిష్కరించారు. విద్యార్థులకు చాలా కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత వేధిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. భావిభారత పౌరులైన విద్యార్థుల జీవితాలు అందంగా తీర్చిదిద్దాలంటే అది కేవలం చదువుతోనే సాధ్యపడుతుందని, అందుకే విద్యారంగంపై ప్రభుత్వం మరింత మెరుగైన కృషి చేయాలని అన్నారు. యూనివర్సిటీ నాయకుడు మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకుడు యువకిశోర్, ఎస్ఎఫ్ఐ నాయకులు దుర్గారావు, మహేష్, భాను, జయచంద్ర, మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజా మహోత్సవం

గొడుగుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్పపడి పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దేవతామూర్తుల విగ్రహాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక మందిరం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివారికి పలు అభిషేకాలతోపాటు విశేష పూజలు జరిపించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప దీక్షాపరులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల అయ్యప్ప శరణుఘోషతో ఆలయం మార్మోగింది. ఈవో తిక్కిశెట్టి రామ్మోహనరావు తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆకట్టుకున్న మందిరం

ఆకట్టుకున్న వేణుగానామృతం

పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో రాధాకృష్ణ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓలేటి గీతాపరమేశ్వరి బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వేణుగానామృతం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రసాద్, కొండ, సురేష్, మణిబాబు, సాయిబాబు, రామకృష్ణ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

చదువుతోపాటు చట్టాల గురించి తెలుసుకోవాలి

గొడుగుపేట, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడే జీవించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్ అన్నారు. పట్టణంలో పవిత్ర డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చట్టాల గురించి కూడా అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే తల్లిదండ్రులతోపాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. న్యాయపరమైన సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కార్డుద్వారా ఫిర్యాదు చేసినా పరిగణనలోకి తీసుకుని పరిష్కరిస్తామని చెప్పారు. తల్లిదండ్రులను గౌరవించాలని, పెంచి పెద్దచేసిన వారిని సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలదేనని అన్నారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కొంగంటి సాయిమోహనరావు, న్యాయవాది చీలి ముసలయ్యలు మోటారు వెహికల్‌ట్టం, సైబర్ నేరాలు తదితర చట్టాల గురించి వివరించారు.

బడి ఈడు పిల్లలు చదువుకోవాలి



లిటిల్ ఫ్లవర్ స్కూలులో మాట్లాడుతున్న న్యాయమూర్తి సోని

విద్యాహక్కు చట్ట ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని మచిలీపట్నం ఎక్సైజ్ మెజిస్ట్రేట్ సోని అన్నారు. గొడుగుపేట ది లిటిల్ ఫ్లవర్ స్కూల్లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని పలు చట్టాల గురించి తెలియజేశారు. న్యాయవాదులు వరదరాజులు, చీలి ముసలయ్యలు వివిధ చట్టాల గురించి తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాభావం అభినందనీయం

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పేదవర్గాలకు చెందిన వారైన పుట్టికి వితంతువులను ఆదుకోవాలనే యువత సేవా దృక్పథం అభినందనీయమని 8వ వార్డు కౌన్సిలర్ గూడవల్లి నాగరాజు అన్నారు. వార్డులోని యువకుల ఆర్థిక తోడ్పాటుతో వితంతువులకు చీరల పంపిణీతో పాటు నూతన సంవత్సర వేడుకలను పట్టణ పరిధిలోని భాస్కరపురంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని 150 మంది వితంతువులకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. పాస్టర్ ప్రశాంత్ జ్యోతి క్రీస్తు సువార్తను అందించారు. 9వ వార్డు కౌన్సిలర్ కొట్టె అంకా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో మభ్యపెడుతున్నారు..

వైసీపీ కౌన్సిలర్ల ఆరోపణ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: అభివృద్ధి పేరు చెప్పి ప్రజలను మభ్యపెడుతూ అడుగడుగునా అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వం తెదేపా ప్రభుత్వమని వైసీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. కౌన్సిల్ సమావేశంలో పాలకపక్షం వ్యవహరించిన విధానాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక రామానాయుడుపేటలోని వైసీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాబా మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ కేవలం వైస్‌ఛైర్మన్ కాశీవిశ్వనాథంతో అకారణంగా కౌన్సిల్‌లో రాద్ధాంతం చేయిస్తూ సభ జరగకుండా, ప్రజాసమస్యలపై ప్రతిపక్షం నోరెత్తకుండా చేస్తున్నారని ఆరోపించారు. వార్డుల్లో నిర్వహించే ప్రతి పనిలోనూ కమీషన్ల కోసం కక్కుర్తిపడుతూ అధికారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. 42వ వార్డు కౌన్సిలర్ దనికొండ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ తన వార్డులో ఇబ్బందుల గురించి చర్చిస్తున్న సమయంలో ఛైర్మన్ తన మాటవినడానికి ఇష్టపడకుండా అజెండాలోని అంశాలను ఆమోదించుకుని వెళ్లిపోవడంలో ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ మేకల సుబ్బన్న మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు అందించే వేతనంలో రూ.300 చొప్పున ప్రతి నెలా తగ్గించి ఇస్తూ సదరు మొత్తాన్ని పాలకులు తమ ఖాతాల్లో జమచేసుకుంటున్నారని ఆరోపించారు. ఉప ప్రతిపక్ష నాయకుడు శీలం మారుతీరావు, 8వ వార్డు కౌన్సిలర్ గూడవల్లి నాగరాజులు మాట్లాడుతూ పాలకపక్షం కొలువుదీరి ఇప్పటికే మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఏ కౌన్సిల్ సమావేశంలోనూ తమకు జీవో అవర్ ఇచ్చి, ప్రజాసమస్యలపై మాట్లాడే అవకాశం కల్పించలేదని వాపోయారు. సమావేశంలో కౌన్సిలర్ మీర్‌అస్గర్‌అలీ, దనికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర కవితావాణి ఎంకి

గొడుగుపేట, న్యూస్‌టుడే: కొంటెతనం మూర్తీభవించిన పవిత్ర కవితావాణి ఎంకి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని మహతీ గ్రంథాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన వెన్నెల కార్యక్రమంలో నండూరి సుబ్బారావు జీవితం-ఎంకి పాటలపై సాహిత్య సదస్సు నిర్వహించారు. అప్పినేడి పోతరాజు మాట్లాడుతూ నండూరి వ్యక్తిత్వంలో నిజాయితీని, ఆయన సాహిత్యంలోని రసామృతాన్ని విశ్లేషించిన తీరు సభికులను ఆకట్టుకుంది. నదండిబొట్ల దత్తాత్రేయశర్మ మాట్లాడుతూ చూపుతో మాట్లాడి శ్వాసతో తినిపించి గుండెల్లోకి వెచ్చగా ప్రవహించే కవిత్వ రసాయనాన్ని తయారుచేసిన వ్యక్తి సుబ్బారావు అన్నారు. భావ భవితకు మెరుగులు దిద్దిన మహనీయుడు అని కొనియాడారు. జంపాని చంద్రిక ఎంకి నాయుడు బావ దంపతుల శృంగార, ప్రేమతత్వాన్ని వివరించారు. పలువురు సాహితీప్రియులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్ సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి బి) పునరుత్పత్తి చేయలేనివి సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్ సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమ్యులేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిడియేషన్ డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎర్రాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా డి) పీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి- మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్డినం సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్ల ద్వారా బి) చేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: గొంటుముక్కల రామయ్య, కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారు. పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పి.జి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాదిరి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతర కృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో వీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బొఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజుల పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెగులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)

శ్రీనటరాజ్- **ప్రాజెక్ట్**, రేవతి- **మళ్లీరావా**, మినీరేవతి- **జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్**
శ్రీవినాయక్- **2 కంట్రీస్**, సిరికృష్ణ- **ఒక్కక్షణం**
సిరివెంకట్- **ఎమ్‌సీఏ**, వెంకటేశ్వర- **జూమంజి**
రాంశాంతి- **సీత రామునికోసం**
రామరాజు- **హలో**
బృందావన్- **తొలిపరిచయం**



పెడన

చంద్రన్న బీమా పేదలపాలిట వరం

గూడూరు, న్యూస్‌టుడే: చంద్రన్న బీమా పథకం పేదలపాలిట వరమని జడ్పీటీసీ సభ్యుడు చిలుకోటి గోపాలకృష్ణగోఖలే అన్నారు. గ్రామానికి చెందిన బి.విజయలక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబసభ్యులకు డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామితో కలిసి శనివారం ఆయన బీమా పరిహారం అందజేశారు. సర్పంచి పెదపూడి ఈశ్వరరావు, ఎన్ఏ బేగ్, బొర్రా నాగరాజు, బీమామిత్ర విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెరువు మూరెడు... పైపులు బారెడు

◆ రూ. 53 లక్షలతో ట్యాంకు నిర్మాణం ◆ విస్తరణలేని పథకం


సాతులూరు రక్షిత మంచినీటి పథకం

న్యూస్‌టుడే - సాతులూరు (బంటుమిల్లి)

ప్రజావసరాలకు చాలీచాలని మంచినీటి చెరువు... కొన్ని నెలలకే చెరువులో నీరు అయిపోతుండటంతో ఏడాది పొడవునా నీరందించలేని పరిస్థితి. దీనికి ఇప్పుడు పైపులైన్లు విస్తరించి ట్యాంకు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. చెరువును విస్తరించకుండా పైపులైన్లు పెంచుతూ కనెక్షన్లు ఇవ్వడం వల్ల కొద్ది కాలానికే చెరువులో నీరు నిండుకుంటుందని బంటుమిల్లి మండలం సాతులూరు, దీని శివారు నాలుగు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొలుత చెరువు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి...

వేసవిలో సాతులూరు పంచాయతీ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతుంటారు. కాలువలకు నీరు రాకపోతే చెరువు నిండే దారిలేదు. మళ్లీ వర్షాకాలం వచ్చే వరకు ఎదురుచూడాల్సిందే. కేవలం 4 ఎకరాల విస్తీర్ణంలో నీటిపథకం చెరువు ఉండటంతో నాలుగు శివారు గ్రామాలకు, 1600 మంది జానాభాకు తాగునీరు అందించడం కష్టమవుతోంది. దళితవాడలో ఇంటింటికీ తాగునీటి సరఫరాలో సమస్య రాకుండా ముందస్తుగా ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ఇందుకు ఎస్సీ ప్రత్యేక పణాళిక నిధుల నుంచి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 53 లక్షలు మంజూరు చేసింది. కాగా చాలీచాలని చెరువు సామర్థ్యాన్ని తలచుకుని ప్రజలు కలవరపడుతున్నారు. సాతులూరు గ్రామంలో తాగునీటి సమస్య ఎంతో కాలంగా ఉంది. రక్షిత నీటి పథకం ఉన్నా దప్పిక తీరని పరిస్థితి. వేసవి మూడు నెలలు గ్రామాల్లో గల బావులే ఆధారం. అందుబాటులో ఉన్న నాలుగు ఎకరాల స్థలంలో చెరువు తవ్వారు. నీటి నిల్వ సామర్థ్యం అవసరంమేరకు లేకపోవడంతో వేసవి రాకముందే చెరువు ఎండుముఖం పడుతోంది. దీని విస్తరణకు గత ఐదేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం చెరువు ఎండుముఖం పడుతోంది. జనవరి 15 తరువాత నీటి సరఫరా అనుమానమే.

విస్తరణకు స్థల సమస్య

గ్రామంలో నీటి పథకం చెరువును విస్తరించేందుకు స్థలం కొరత ఉంది. ప్రస్తుతం ఉన్న చెరువు అంచునే దేవాదాయ శాఖకు చెందిన కొంత పొలాన్ని కొనుగోలు చేయాలన్న ఆలోచన ఉన్నా నిబంధనలు అవరోధంగా ఉన్నాయి. దేవాదాయ భూముల విక్రయంలో అడ్డంకుల కారణంగా చెరువు విస్తరణ జరగటం లేదు. ఈ పొలాలను లీజుకి తీసుకుని చెరువును విస్తరించాలన్న ప్రతిపాదన ఉన్నా ముందడుగు పడలేదు.

ప్రతిపాదనలు ఉన్నాయి



చెరువును విస్తరించాలన్న ఆలోచన ఉంది. ఐదేళ్ల క్రితమే ప్రతిపాదనలు పంపించాం. కృత్తివెన్ను నాగేశ్వరస్వామి వారి దేవస్థానానికి సంబంధించిన భూములను లీజుకు తీసుకుని చెరువును విస్తరించేందుకు ప్రతిపాదనలు ఇచ్చాం. ఇంతవరకు ఈ విషయంలో కదలిక లేదు.

- చోడవరపు రాధాకృష్ణ, మాజీ సర్పంచి

ప్రయత్నిస్తాం...



మంచినీటి చెరువును విస్తరించాలి. లేకుంటే ఎంత ఖర్చు చేసినా ఫలితం శూన్యం. చెరువు విస్తరణ ప్రతిపాదనలు పరిశీలిస్తాం. సమస్యను శాసన సభ్యుని దృష్టికి తీసుకువెళ్లి ఆయన సహకారంతో విస్తరణ చేపడతాం.

- నాగబాబు, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక


పెనుమల్లి బృందానికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీలు

పెడన, న్యూస్‌టుడే: గన్నవరంలో శనివారం జరిగిన జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో పెడన మండలానికి చెందిన విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. పెడన మండలం పెనుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.ప్రణీత్, ఎ.హేమంత్ ప్రదర్శించిన 'కాలుష్య నియంత్రణలో బయోప్లాస్టిక్స్' నమూనా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర ప్రదర్శనకు ఎంపికైంది. ఈ ప్రదర్శనకు గైడ్ టీచర్‌గా ఎంసీ హెచ్‌వీఎల్ఎన్ కృపావర్ధన్ వ్యవహరించారు. వ్యక్తిగత విభాగంలో పెడన భట్ట జ్ఞానకోటయ్య జడ్పీ హైస్కూలు విద్యార్థి కె.దుర్గానాగ శశాంక్ తన ఉపాధ్యాయిని కె.లక్ష్మీదేవి సహకారంతో ప్రదర్శించిన నాచుతో సేద్యం, పర్యావరణ పరిరక్షణ అంశం ప్రథమస్థానం సాధించింది. ఉపాధ్యాయుల వ్యక్తిగత విభాగంలో స్థానిక తోటమూల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎల్.ఇందిర ప్రదర్శించిన హెల్దీ ఇండియా అంశం కూడా ప్రథమంలో నిలిచి పెడనకు జిల్లాస్థాయిలో వరుసగా మూడు స్థానాలు తెచ్చిపెట్టింది. జనవరి 3 నుంచి 5వరకు నెల్లూరులోని సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పొల్గొంటారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, ఇన్‌ఛార్జి ఎంఈవో భవిరి శంకర్‌నాథ్ తదితరులు అభినందించారు.


వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం సాధించిన పెడన హైస్కూలు విద్యార్థి

గత వైభవానికి చరిత్ర ప్రతీక

బంటుమిల్లి, న్యూస్‌టుడే: చరిత్ర... గత వైభవానికి ప్రతీక అని స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాల డైరెక్టర్ సాబు జాన్ అన్నారు. పాఠశాల్లో శనివారం నిర్వహించిన సోషల్‌డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పూర్వ కాలంలో రాజులు, చక్రవర్తులు అనేకమంది ఎంతో ధైర్య సాహసాలతో దేశ చరిత్రకు కారణమైన కట్టడాలను నిర్మించి, చిరస్మరణీయులుగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా ప్రతి వ్యక్తి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నిర్మాణంలోని పోలవరం ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజి, అగ్నిపర్వతాలు, సౌర కుటుంబం, చంద్రుడు, భూమి చుట్టూ తిరిగే ప్రక్రియ అంశాలను కళ్లకు కట్టినట్లు నమూనాలు ప్రదర్శించి చూపారు. ప్రధానోపాధ్యాయుడు ఝాన్సీసాబు, ఉపాధ్యాయులు స్టీవెన్, సాంబయ్య, తిరుమల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవరచుకోవాలి


విద్యార్థులతో ప్రకాష్ తదితరులు

లక్ష్మీపురం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. భీమవరానికి చెందిన సూర్యమిత్ర ఎగ్జిమ్ ఛైర్మన్ యర్రంకి సూర్యారావు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కొప్పినీడి సూర్యప్రకాష్ తన స్నేహితుడైన సూర్యారావు దృష్టికి విద్యార్థుల సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి దుస్తులు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. శనివారం ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ప్రధానోపాధ్యాయని విజయకుమారి, పీఈటీ నాగబసవయ్య, మహేష్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ప్రగతికి ప్రభుత్వ తోడ్పాటు

పెడన, న్యూస్‌టుడే: మత్స్యకారుల ప్రగతికి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం పెడన, గూడూరు మండలాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ మత్స్యకారులకు ఆటోలు, వ్యాన్‌లను ఆయన అందజేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా మత్స్యకారులకు ప్రభుత్వం వినూత్న పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. మత్స్య సంపదను రవాణా చేసేందుకు వాహనాలను 90 శాతం రాయితీపై తొలిసారిగా అందజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో మొత్తం రూ. 35 లక్షల రాయితీతో పది వ్యానులు, 4 ఆటోలు అందజేస్తున్నామన్నారు. మత్స్యకారులను ప్రగతిపథంలో నడిపించేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పెడన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుడిశేవ రామారావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి బి.రాజ్‌కుమార్, గూడూరు మండల తెదేపా అధ్యక్షుడు పోతన స్వామినాయుడు, పెడన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకర సమాజం

పినగూడూరులంక (గూడూరు), న్యూస్‌టుడే: ప్రకృతిసేద్యంతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు మేకపోతుల విజయరామ్ అన్నారు. శనివారం స్థానిక గోక్షేత్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులతో నిర్వహించిన సదస్సులో ఆయన ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను వివరించారు. ఆసుపత్రులకు దూరంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారం ఔషధమై ఉండాలన్నారు. దానికి ప్రకృతి వ్యవసాయం ఒక్కటే మార్గమని తెలిపారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు పయనించాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నందున అందరూ అవగాహనతో ముందుకు రావాలన్నారు. రైతులకు తనవంతు సహాయ సహకారాలు అందించడాకి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. దేశంలో వివిధ ప్రాంతాల్లోని దేశీయ విత్తనాలు సేకరించి ఏటా విత్తన పండుగ నిర్వహించి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంటలకు అవసరమైన పోషకాలన్నీ భూమిలోనే ఉంటాయని, ప్రకృతిసాగులో మొదట ఒడుదొడుకులు ఎదురైనా భూమి స్థిరత్వం ఏర్పడిన తరువాత మంచి దిగుబడులు వస్తాయన్నారు. వ్యవసాయ శాఖ మచిలీపట్నం ఏడీ శ్రీనివాసరావు, ఏవో జెన్నీ మాట్లాడుతూ ప్రకృతిసాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక వివరాలను తెలియజేశారు. జీవామృతం, బీజామృతం తయారీ తదితర అంశాలపై విజయరామ్ అవగాహన కల్పించారు. సీఆర్పీలు ముకుంద్, గోవిందు, ఎంపీఈవోలు నాగేశ్వరరావు, లత, రైతులు పాల్గొన్నారు


జీవామృతం పంటపై చూపే ప్రభావం గురించి వివరిస్తున్న విజయరామ్

'చిరంజీవులు సేవలు నిరుపమానం'


చిరంజీవులు దంపతులను సత్కరించిన ఎంఈవో, ఉపాధ్యాయులు

పెడన, న్యూస్‌టుడే: విద్యా రంగానికి ప్రధానోపాధ్యాయుడు కుమ్మరి చిరంజీవులు అందించిన సేవలు నిరుపమానమని ఇన్‌ఛార్జి ఎంఈవో బి.శంకర్‌నాథ్ అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 32 ఏళ్లపాటు పనిచేసి ఆదివారం ఉద్యోగ విరమణ చేయనున్న పెడన జోగానందరావు కాలనీ ప్రధానోపాధ్యాయుడు చిరంజీవులును సహచర ఉపాధ్యాయులు శనివారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో మాట్లాడుతూ నాలుగేళ్లపాటు పోలీసు శాఖలో పనిచేసి ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో 1985లో ఈ రంగంలోకి వచ్చిన చిరంజీవులు గుడ్లవల్లేరు, విస్సన్నపేట, చాట్రాయి మండలాల్లో పనిచేశారన్నారు. గత 17 ఏళ్లుగా పెడన మండలంలో పనిచేస్తూ మంచి ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకొన్నారని కొనియాడారు. చిరంజీవులు దంపతులను సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ఎం.రామయ్య, కార్యదర్శి వీవీఎస్ఆర్ఎస్ నాయుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోపాల్ శేఖర్, సీఆర్పీలు హమీద్, హమీదుల్లా పాల్గొన్నారు.

పెడన

సవరణల చట్టంపై సంతకాల సేకరణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: 2013 భూసేకరణ చట్టంలో మార్పులు చేసి ప్రభుత్వం రాష్ట్రపతికి పంపించిందని, ఈ చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తామని రైతు సంఘం తూర్పుకృష్ణా ప్రతినిధి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. చట్టానికి ఆమోదం తెలపవద్దంటూ రాష్ట్రపతికి లక్షల సంతకాలతో కూడిన వినతిపత్రం పంపనున్నట్లు తెలిపారు. శనివారం రైతు సంఘం ప్రతినిధులు బంటుమిల్లిలో 2013 సవరణల భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. అన్ని వర్గాల రైతులు ఈ చట్టం కారణంగా నష్టపోతారని అన్నారు. అజయ్‌గోష్, మాజేటి శ్రీనివాసరావు, పోసిన మోహనరావు పాల్గొన్నారు.



వాదోపవాదాలు... ఆగ్రహావేశాలు...

- కౌన్సిల్ అత్యవసర సమావేశం వాయిదా
- రహదారి నిర్మాణం నిలిపివేత అంశంపై వివాదం
- ఛైర్మన్‌పై తెదేపా, వైకాపా కౌన్సిలర్ల ధ్వజం
- కమిషనర్‌పై ఎమ్మెల్యే, తెదేపా కౌన్సిలర్ల ఆగ్రహం


సభ్యులను శాంతపరుస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

పెడన, న్యూస్‌టుడే: గతంలో ఎన్నడూలేని విధంగా 55 అంశాల భారీ అజెండాతో ఏర్పాటు చేసిన పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఎటువంటి చర్చా జరగకుండానే వాయిదా పడింది. వైస్‌ఛైర్మన్ అబ్దుల్ ఖయ్యూం ప్రాతినిధ్యం వహిస్తున్న నాలుగో వార్డు లోని ఒక మురుగునీటి చెరువు (తామర చెరువు)లో రహదారి నిర్మాణం అంశంపై వాదోపవాదాలతో సభ రసాభాసగా మారింది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగిన ఈ సమావేశంలో కౌన్సిల్లో విపక్ష తెదేపా సభ్యులతోపాటు అధికార వైకాపాకు చెందిన కొంత మంది సభ్యులు ఛైర్మన్ ఆనందప్రసాద్‌పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ సభను స్తంభింపచేశారు. ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో ఛైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారు. ఎక్స్‌అఫీషియో సభ్యుడి హోదాలో ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు హాజరయ్యారు.

చివరి అంశంతో మొదలై...

ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎమ్మెల్యే రాక ఆలస్యం కావటం, ఆ తర్వాత మధ్యాహ్న భోజన విరామంతో మధ్యాహ్నం 2 గంటలకు మొదలయింది. 55 అంశాల అజెండాలో చిట్టచివరన ఉన్న తామరచెరువులో రహదారి నిర్మాణ అంశాన్ని వైస్ ఛైర్మన్ ప్రస్తావించారు. గత నవంబరు 9న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ రహదారికి రాష్ట్ర ఆర్థిక సంస్థ నిధులు రూ.4 లక్షలు మంజూరు చేస్తూ కౌన్సిల్ తీర్మానించగా ఏకారణంతో తిరిగి పెండింగ్‌లో పెట్టారని సభాధ్యక్ష స్థానంలో ఉన్న ఛైర్మన్‌ను ఆయన ప్రశ్నించారు. ఇక్కడినుంచి సమావేశంలో రగడ ప్రారంభమైంది. రహదారి నిర్మాణంపై అభ్యంతరం తెలుపుతూ మాజీ కౌన్సిలర్ అతావుర్ రెహ్మాన్ మీకోసంలో ఫిర్యాదు చేసినందున నిలిపివేశామని ఛైర్మన్ బదులిచ్చారు. దీంతో తెదేపా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఛైర్మన్ పోడియంను చుట్టుముట్టి నిరసనలు తెలిపారు. కౌన్సిల్ నిర్ణయమే శిరోధార్యమని, కలెక్టర్ ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఎలా నిలిపివేస్తారని ప్రశ్నించారు. ఈ ఫిర్యాదుపై ఆర్డీవో జారీ చేసిన ఆదేశానుసారం నిర్మాణం నిలిపివేశామని ఆనందప్రసాద్ ఇచ్చిన వివరణకు తెదేపా సభ్యులు సంతృప్తి చెందలేదు. వీరికి వైకాపాకు చెందిన 5, 6 వార్డుల కౌన్సిలర్లు మెహరున్నీసా, అమీనాబీ కూడా మద్దతు పలికారు.

కమిషనర్‌పై ఆగ్రహం...

ఈ క్రమంలో ఛైర్మన్ ఆదేశాల మేరకు కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు ఇచ్చిన వివరణపై తెదేపా సభ్యులు మరింత కోపోద్రిక్తులయ్యారు. ఆయన సీటు వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ఒకానొక దశలో ఎమ్మెల్యే కూడా కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపాకు చెందిన ఒక మాజీ ప్రజాప్రతినిధి ఫిర్యాదుచేస్తే అభివృద్ధి పనులను ఎలా నిలిపివేస్తారని ధ్వజమెత్తారు. కలంకారీపై కూడా కొంతమంది ఫిర్యాదులు చేస్తున్నారని, అలాగని ఆ పరిశ్రమను నిలిపివేస్తామా అంటూ ప్రశ్నించారు. ఛైర్మన్ ఏదిచెపితే అది చేయడం తప్ప కమిషనరు ఎమ్మెల్యే అన్నా, తెదేపా ప్రజాప్రతినిధులన్నా గౌరవం లేదని కోఆప్షన్ సభ్యుడు రెహ్మాన్‌బేగ్ విరుచుకుపడ్డారు. పురపాలికలో పాలన నడవడం లేదని, అన్ని ప్రభుత్వ పథకాలు అమల్లో కుంటుపడ్డాయని కౌన్సిలర్లు బెజవాడ నాగరాజు, యర్రా నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పురపాలికలో హౌసింగ్ పథకం అమలు కావటం లేదని, బీఎల్‌సీ కింద అర్హుల జాబితాను ప్రభుత్వానికి పంపించటంలో కమిషనర్ తీవ్ర జాప్యం చేశారని తెదేపా కౌన్సిలర్లు విరుచుకుపడ్డారు.

సమావేశం వాయిదా...

అజెండా ప్రారంభంలో అంశాలు చదివి వినిపించే సమయంలో వైస్ ఛైర్మన్ ప్రతిఘటించటంతో సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ దశలో ఎమ్మెల్యే సూచన మేరకు ఛైర్మన్ సమావేశాన్ని వాయిదావేశారు. అజెండాను ఆమోదించకుండానే సమావేశం వాయిదా పడింది. తెదేపా కౌన్సిలర్లకు, ఛైర్మన్‌కు మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు వైకాపా కౌన్సిలర్ కటకం ప్రసాద్ తెదేపా కౌన్సిలర్లతో చర్చించారు. ఈ సమావేశంలో కౌన్సిల్లో తెదేపా పక్షనేత బొడ్డు వేణుగోపాలరావు, కౌన్సిలర్లు పిచ్చుక సతీష్, వీరంకి నరసింహారావు, జన్ను వీరకుమారి, పిచ్చుక శ్యామల సునీత తదితరులు పాల్గొన్నారు.

ఒక్కటైన ముస్లిం ప్రజాప్రతినిధులు...

వైస్ ఛైర్మన్ వార్డుకు సంబంధించి రహదారి విషయంలో ముస్లిం ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా ఒక్కటిగా నిలిచారు. తామరచెరువులో రహదారి నిర్మిస్తే నాలుగో వార్డుతోపాటు 5, 6 వార్డులకు గుడివాడ రోడ్డు నుంచి కొంత దూరం తగ్గుతుంది. రహదారి నిర్మాణంపై మొదటి నుంచీ అభ్యంతరం తెలుపుతున్న ఛైర్మన్ ఒక వ్యూహంతో ముందుకు సాగారు. అయితే తెదేపాతోపాటు సొంత పార్టీ ప్రజాప్రతినిధుల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. తన అనుచరులతో ఈ ఫిర్యాదు చేయించారని తెదేపా సభ్యులు చేసిన విమర్శలను ఛైర్మన్ ఆనందప్రసాద్ తిప్పికొట్టారు. చివరగా ఈ అంశంతోపాటు అజెండాలో మిగిలిన అంశాలను వాయిదా వేశారు.


కమిషనర్ నాగేశ్వరరావుపై ధ్వజమెత్తుతున్న వైస్‌ఛైర్మన్ ఖయ్యూం, తెదేపా కౌన్సిలర్లు

భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం


సీతారాముల కల్యాణ మహోత్సవంలో భక్తులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రధాన రామాలయంలో శనివారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు బృందావనం వేణుగోపాలాచార్యులు భక్తులతో కల్యాణం చేయించారు. గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొని తిలకించారు.

జన్మభూమి కార్యక్రమాలను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు

గూడూరు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాలను విజయవంతం చేద్దాం అంటూ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రెండో తేదీ నుంచి జన్మభూమి గ్రామసభల నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జన్మభూమి సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. గ్రామాల్లో జరిగే సభల విషయాన్ని ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వివిధ శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రదర్శించాలన్నారు. పలుఅంశాలపై ఆయన సమీక్షించారు. ఎంపీడీవో పి.పద్మ జన్మభూమి మాట్లాడుతూ సభల వివరాలు వెల్లడించారు. డిప్యూటీ తహసీల్దారు వాసుదేవరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

'ప్రతిసభా విజయవంతం కావాలి'

మండలంలో నిర్వహించే ప్రతిసభా విజయవంతం కావాలని ఎంపీపీ వలవల సత్యనారాయణ అన్నారు. జన్మభూమి గ్రామసభల నిర్వహణపై కృత్తివెన్ను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సభలో ఆయనతోపాటు జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు, డీసీ ఛైర్మన్ భాస్కరరావు తదితరులు ప్రసంగించారు. మండల ప్రత్యేక అధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ జన్మభూమి సభలను ఉన్నతాధికారులు పరిశీలిస్తారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు అందరూ పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలని చెప్పారు. ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిద్దాం... ఆత్మగౌరవంతో జీవిద్దాం

- నందిగామలో విద్యార్థుల ప్రదర్శన
- పెడన, తరకటూరు నీటి పథకాల పరిశుభ్రత

పెడన, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతోపాటు సామాజిక పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు అన్నారు. జనవరి 8వరకు జరుగనున్న ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం మండలంలోని ఉప్పలకలవగుంట సామూహిక నీటి పథకంతోపాటు గూడూరు, బందరు మండలాల్లో 29 గ్రామాలకు తాగునీటిని సరఫరాచేసే తరకటూరు నీటి పథకం వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టారు. రిజర్వాయర్లను శుభ్రపర్చిన అనంతరం అధికారులు మొక్కలు నాటారు. ఉప్పలకలవగుంటలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటిస్తూ ఆత్మగౌరవంతో జీవించాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు 4 వేల మరుగుదొడ్లు నిర్మించామని, ప్రజలు సద్వినియోగం చేసుకొని బహిరంగ మలవిసర్జన దురాచారాన్ని రూపుమాపాలని పిలుపునిచ్చారు.

నందిగామలో విద్యార్థుల ప్రదర్శన

మండలంలోని నందిగామలో మచిలీపట్నం శ్రీహర్ష విద్యా సంస్థలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ప్రదర్శన నిర్వహించారు. పరిశుభ్రతతోపాటు



నందిగామలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

విద్య ఆవశ్యకతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ఏహెచ్ఎస్ నాగమల్లేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి బి.సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెడన పట్టణంలో...

పెడన పురపాలికలోని 1000 కేఎల్ రిజర్వాయర్‌ను మున్సిపల్ సిబ్బంది శుభ్రపర్చారు. హెడ్ వాటర్ వర్క్స్‌లో వివిధ విభాగాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏఈ వెంకటేష్ పర్యవేక్షించారు.

ఆశీలు వసూలుపై రెవెన్యూ అభ్యంతరం

పెడన, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ లారీ నుంచి మున్సిపల్ ఆశీలు వసూలు చేసేందుకు జరిగిన ప్రయత్నాన్ని రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. శనివారం మచిలీపట్నంలోని ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి పెడనకు రేషన్ బియ్యం లారీలో వచ్చాయి. ఇంతలో అక్కడికి వచ్చిన ఆశీలు గుత్తేదారు తరపున వ్యక్తి ఆశీలు చెల్లించాలని కోరాడు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సరకును దింపేందుకు వచ్చామని చెప్పినా వినలేదు. అందులో ఉన్న సరకును దించేందుకు వీల్లేదని చెప్పడంతో డ్రైవర్ నేరుగా లారీని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్లి తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ వెంటనే మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేసే నిత్యవసరాల నుంచి ఆశీలు వసూలు చేసే హక్కు లేదని కమిషనర్ తెలిపారు. ఇలాంటి సంఘటనలను పునరావృతం చేయవద్దని సదరు గుత్తేదారుకు తహసీల్దార్ స్పష్టం చేశారు.

నేడు ములపర్రులో లక్షపత్రి పూజ

ములపర్రు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: స్థానిక పార్వతీసమేత నాగేశ్వరస్వామివారి ఆలయంలో లక్షపత్రి పూజ ఆదివారం నిర్వహించనున్నారు. వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ పూజా కార్యక్రమానికి సంబంధించిన పూజాదళాలను శనివారం ములపర్రు, నాగేశ్వరరావుపేట, జానకిరామపురం, లక్ష్మీనారాయణపురం తదితర గ్రామాల్లో ట్రాక్టరుపై ఊరేగించారు. లక్షపత్రి పూజలో భాగంగా అన్నసమారాధన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో పాలుపంచుకోవాల్సిందిగా నిర్వాహక కమిటీ విజ్ఞప్తి చేసింది.

ప్రతి ఇంటికీ శుద్ధ జలం

ఆకుమర్రు (గూడూరు), న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి శుద్ధజలం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ గోపాల్ అన్నారు. ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమాల్లో భాగంగా శనివారం పలుగ్రామాల్లో తాగునీటి సరఫరా విధానాన్ని పరిశీలించారు. తరకటూరు సామూహిక పథకం ద్వారా సరఫరా అయ్యే నీటిని సిబ్బందితో పరీక్షలు చేయించారు. నీటి పరీక్షలపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. ఇంటికి వచ్చే నీరు శుద్ధమైనదా, కాదా అని తెలుసుకోవడం చాలా సులభమని, ఎలా పరీక్షించవచ్చో అవగాహన కల్పించారు. గ్రామాల్లో రక్షితనీటి పథకాలకు అందించిన కిట్‌లను కూడా వినియోగించాలని సూచించారు. గూడూరు, తరకటూరు తదితర గ్రామాల్లో నీటి శుద్ధతపై అవగాహన కల్పించారు. డీఈ ధనానంద్, ఏఈ లోయ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

సినిమాలు

తిరువూరు: న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీవెంకట్రామ- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో **శ్రీశ్రీకృష్ణ-** ఒక్కక్షణం
విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : 2కంట్రీస్

అది విస్సన్నపేట శివారు ప్రాంతం.. రాజీవ్‌నగర్ కాలనీ.. ఇక్కడ కనీస మౌలిక సదుపాయాలైన రహదారులు, వీధి దీపాలు, మురుగు కాలువలూ కన్పించవు. ఏళ్ల తరబడి వీటి కోసం కాలనీ వాసులు ఎదురుచూస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటనలకే పరిమితమవుతున్నారు తప్ప, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంలేదు. వీటికి తోడు ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకోకుంటే ఆక్రమణలకు గురవుతుండటంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితిలో ప్రజలు ఉన్నారు.

స్థలం కనిపిస్తోంది..
కబ్జాకు గురై..


విస్సన్నపేట రాజీవ్‌నగర్ కాలనీ

★ రాజీవ్‌నగర్ కాలనీలో ఇదీ పరిస్థితి
★ మౌలిక సదుపాయాలూ కొరతే
★ పర్యటనలకే నేతలు, అధికారులు పరిమితం

విస్సన్నపేట, న్యూస్‌టుడే

2005లో తిరువూరు నుంచి ప్రాతినిధ్యం వహించిన మంత్రి కోనేరు రంగారావు 325 పేద కుటుంబాలకు విస్సన్నపేట రాజీవ్‌నగర్‌లో స్థలాలు కేటాయించారు. వీరందరికీ గృహ నిర్మాణ శాఖ ద్వారా గృహాలు ప్రభుత్వమే మంజూరు చేస్తుందని, అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాటి సర్కారు హామీ ఇచ్చింది. ఇక్కడ ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకొచ్చిన పేదలకు అప్పట్లో ఉచితంగా కంకర సరఫరా చేయటంతో పాటు, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నీటి సదుపాయం కోసం తొట్లు నిర్మించి, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. ఇలా ఇక్కడ ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకొచ్చిన కుటుంబాలకు అనంతర కాలంలో గృహ నిర్మాణ శాఖ మధ్యలోనే నిధులు నిలిపివేయటంతో పలు గృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అప్పటికే అక్కడ నివసిస్తున్నవారికి పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించటంలో నాటి నుంచి నేటి వరకు అధికారులు విఫలమయ్యారు. దీనికితోడు కొందరి స్థలాలు, సగంలో నిలిచిన ఇళ్లు కబ్జాకు గురయ్యాయి. మరికొందరు పేదలను మభ్యపెట్టి, వారికి మంజూరైన స్థలాలను సొంతం చేసుకున్నారు.

పర్యటనలే కానీ... ఫలితం లేదు...

కాలనీ ఏర్పాటైన నాటి నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇక్కడ పర్యటించి, మౌలిక సదుపాయాల కల్పనపై ఎన్నో హామీలు ఇచ్చారు. కానీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికీ ఇక్కడ గోతులమయమైన రహదారులు, వెలగని వీధి దీపాలే ఇందుకు సాక్ష్యంగా చూపుతున్నారు. మరోవైపు అసంపూర్తిగా ఉన్న గృహాల్లో పిచ్చిమొక్కలు పెరిగి, పాముల సంచారంతో రాత్రి సమయాల్లో భయాందోళనకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. కాలనీలో సామాజిక అవసరాలకు కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైనా, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించిన దాఖలాలు లేకపోవటం విమర్శలకు తావిస్తోంది. ఇటీవల కాలనీలోని అద్దె గృహంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం కోసం రెవెన్యూ అధికారులు సామాజిక అవసరాలకు కేటాయించిన స్థలం చూపగా, అధికారులు చూపిన మరుసటిరోజే ఆక్రమణ జరగటం ఇందుకు నిదర్శనంగా ఈ ప్రాంతవాసులు వాపోతున్నారు.

ఉదాహరణలివిగో...

★ తమకు మంజూరైన స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రాగా, ప్రభుత్వం నిధులు నిలిపివేసిందని, తాజాగా గృహాలు మంజూరవుతున్న విషయం తెలుసుకుని, ఇల్లు నిర్మించుకునే యత్నం చేయగా, అప్పటికే తమ స్థలం కబ్జాకు గురైందని షేక్ సమద్ భార్య గౌసియాబేగం వాపోయారు. ఆక్రమించినవారికి రెవెన్యూ శాఖ పట్టా మంజూరు చేసిందని చెప్పారు. ఇదే సమస్య తనకు ఎదురైందని మరో మహిళ షేక్ తాహేరాబేగం తెలిపారు.

★ విస్సన్నపేటలో ఆటో నడుపుతూ జీవించే తమ కుటుంబానికి కాలనీలో మంజూరైన స్థలంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరైన నిధులతో పునాదులు నిర్మించుకున్నామని, అనంతరం నిధులు లేక నిలిచిపోయిందని షేక్ తురాబ్‌వలి భార్య షాహిదాబేగం తెలిపారు. గత ఏడాది ఇల్లు నిర్మించుకునే యత్నం చేయగా, అప్పటికే ఈ స్థలం మధ్యలో పాక ఏర్పాటు చేసి, కొందరు ఆక్రమించారని తెలిపారు. తమ స్థలం తమకు ఇప్పించాలని ఏడాదిగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగలేదని వాపోయారు.

★ పొరుగు రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి ఈ ప్రాంతంలో ఇద్దరు పేదలకు మంజూరైన స్థలాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, భవనం నిర్మించారు. తాజాగా ఈ రెండు స్థలాలను తన సంబంధీకుల పేరుతో మార్పు చేసేందుకు ప్రజాప్రతినిధుల ద్వారా రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.

రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి

లక్ష్మీపురం, కాకర్ల(తిరువూరు): వాహనాలు నడిపే వారు గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకునేందుకు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని సెక్టార్-1 ఎస్సై లోవరాజు సూచించారు. మండలంలోని లక్ష్మీపురం, కాకర్ల సమీపంలో శనివారం సాయంత్రం ఆయన వాహనాల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని 30 మంది వాహన చోదకులకు జరిమానా విధించారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం


వేదికపై ఎమ్మెల్యే రక్షణనిధి, ప్రముఖులు

రాజుపేట(తిరువూరు), న్యూస్‌టుడే: సామాజిక బాధ్యతగా స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. స్థానిక ఐడియాస్ సేవా సంస్థ ద్వారా బాలల సేవా కార్యక్రమాలు చేపట్టి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సంస్థ కార్యాలయంలో జరిగిన రజతోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించటంతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న సంస్థ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. సంస్థ ఆవిర్భావం నుంచి చేపడుతున్న సేవా కార్యక్రమాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. అనంతరం చిన్నారుల ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంస్థ డైరెక్టర్ అవ్వారు శౌరికి చిన్నారులు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మల్లేల సర్పంచి కలకొండ రవికుమార్, న్యాయవాది రేగళ్ల మోహనరెడ్డి, ఆర్సీఎం చర్చి ఫాదర్ సుగణరాజు తదితరులు పాల్గొన్నారు.

గురువుల రుణం తీర్చుకోలేనిది

పాతతిరువూరు(తిరువూరు), న్యూస్‌టుడే: సమాజానికి అవసరమైన ఉన్నత పౌరులను తీర్చిదిద్దటంలో కీలకపాత్ర పోషించే గురువుల రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రంగరాజు పదవీ విరమణ సందర్భంగా స్థానిక కళాశాలలో శనివారం జరిగిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూడు దశాబ్దాల పాటు అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ వేలాది మంది విద్యార్థులకు విద్యాదానం చేసిన రంగరాజు కృషిని కొనియాడారు. కళాశాలలో నెలకున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం రంగరాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్పీ పీసీ ఛైర్మన్ పుల్లయ్యచౌదరి, న్యాయవాది సంకురాత్రి జనార్దనరావు, వైస్ ప్రిన్సిపల్ ఉమారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సొంగా సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయానికి పట్టం


సంప్రదాయ వస్త్రధారణ పోటీలో తిరువూరు శ్రీచైతన్య పాఠశాల బాలికలు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచైతన్య, సిద్ధార్థ పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థినులకు శనివారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. రంగు రంగులతో కూడిన రంగవల్లులను బాలికలు పోటీపోటీగా వేసి అబ్బురపర్చారు. అనంతరం జరిగిన సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా వస్త్రధారణతో హాజరై ఆకట్టుకున్నారు. ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. శ్రీచైతన్య పాఠశాల ఆర్ఐ గురుప్రసాద్, ప్రిన్సిపల్ రాజశేఖర్, సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ ఉప్పలపాటి చక్రపాణి, ప్రధానోపాధ్యాయుడు బిరుదురాజు రవికుమార్, ఉపాధ్యాయనులు పర్యవేక్షించారు.

ఇళ్ల స్థలాలకు పట్టాలిప్పించాలని వినతి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: రెక్కాడితేగాని డొక్కాడని గిరిజన కుటుంబాలు నివసిస్తున్న ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని పలువురు నివాసితులు తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ సర్వే నంబరు 317/1, 33లో 40ఏళ్ల నుంచి 35 కుటుంబాల వారం నివాసం ఉంటున్నామని, ఒక్కో పూరిపాకలో రెండు, మూడు కుటుంబాల వారు ఉంటున్నామని, పాకలకు విద్యుత్తు మీటర్లు ఉండటంతో పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరయ్యాని, అధికారులు పొజిషన్ సర్టిఫికెట్స్ అడుగుతున్నారని నివాసిత స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని బి.రాములు, బి.బాలాజి, బి.జమలయ్య, డి.బుజ్జి, కె.పండుబాబు, బి.దుర్గ, కె.బోడెమ్మ, నాయకులు ఎం.డేవిడ్, దాడి, ఆదినారాయణ, కృష్ణయ్య, వెంకటేశ్వరరావులు కోరారు. ఈవిషయమై తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఆ స్థలం ఎన్‌హెచ్ 30కి సంబంధించిన పోరంబోకు పరిధిలో ఉండటం వల్ల ఇళ్ల స్థలాలకు కేటాయించటం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయ స్థలం ఉంటే పరిశీలిస్తామని చెప్పారు.

'రైతుల సంక్షేమం పట్టని ప్రభుత్వం'

ఆర్లపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య ఆరోపించారు. మండలంలోని ఆర్లపాడు, కనుమూరు, అనుముల్లంక, వినగడప, కొత్తపల్లి, లింగాల, సొబ్బాలలో సీపీఎం అనుబంధ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రైతు రథయాత్రలో ఆయన మాట్లాడారు. నకిలీ మిరప నారు బాధితులైన రైతులకు పరిహారం చెల్లించకుండా ప్రభుత్వంలోని పెద్దలే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సీహెచ్.వీరారెడ్డి, జి.సీతారామిరెడ్డి, జి.వీరభద్రం, ఎన్.నర్సింహ, బండి వీరబాబు, ఎం.వెంకటరెడ్డి, చినసత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా ట్యాంకుల శుభ్రం

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం గంపలగూడెంలో తాగునీరు సరఫరా చేసే మూడు ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేశారు. సర్పంచి కె.విశ్వేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సీహెచ్.ప్రసాద్, ఈవోపీఆర్డీ సీహెచ్.శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ప్రతినిధులు చిన్నబ్బాయి, తిరుపతిరావులు ట్యాంకులను శుభ్రం చేయించి నీటి పరీక్షలు, క్లోరినేషన్ చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలని అధికారులు సూచించారు.

విద్యార్థుల ప్రదర్శన

విస్సన్నపేట : ఆరోగ్యం, పరిశుభ్రత మెరుగుపరుచుకోవాలంటూ స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు శనివారం విస్సన్నపేటలో ప్రదర్శన నిర్వహించారు. దీన్ని విస్సన్నపేట ఎస్సై బి.తులసీధర్, మాజీ సర్పంచి కుక్కడపు ప్రసాదరావులు ప్రారంభించగా, విద్యార్థులు రెండు బృందాలుగా ప్రదర్శన చేపట్టారు. తొలిబృందం బ్యాండుతో నడుస్తూ చేయగా మరో బృందం ప్లకార్డులతో సైకిళ్లపై ప్రదర్శన నిర్వహించింది. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించే దిశగా ఇది చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కే.సైదులు సాహెబ్ తెలిపారు.

గ్రీటింగ్ కార్డుల తయారీలో శిక్షణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలు రానున్న నేపథ్యంలో స్థానిక ఏడో వార్డు ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వయంగా గ్రీటింగ్ కార్డులు, పూలబొకేల తయారీలో శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.జయశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లోని నైపుణ్యాలు మెరుగు పరుచుకునేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడటంతో పాటు వారిలోని సృజనాత్మకతను గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.

తిరువూరు

అర్హులకు పథకాల మంజూరుకు వినతి

తిరువూరు: గతంలో జరిగిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తు చేస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేయాలని సమాచార హక్కు చట్టం ప్రచార వేదిక ప్రతినిధులు తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కార్యాలయాల్లో కలిసి వినతి పత్రాలు అందజేశారు. నాయుడు రామకృష్ణ, ఎం.గోపాల్, డి.మల్లేశ్, నరసింహారావు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడా నైపుణ్యం అవసరం



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

కోకిలంపాడు(తిరువూరు), న్యూస్‌టుడే: ఆటల్లో ప్రతిభ చూపిన వారికి చక్కని గుర్తింపు లభిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు సూచించారు. గ్రిగ్ మెమోరియల్ సందర్భంగా మండలంలోని కోకిలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి బాలుర ఆటల పోటీలను శనివారం ఆయన జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందుతో కలిసి ప్రారంభించారు. పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ ఖోఖోలో తిరువూరు లయోలా పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. బహుమతి ప్రదానోత్సవంలో విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి గొర్ల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, పీఈటీ గద్దె అనిత తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమల్లో సాధికార మిత్రలు కీలకం

గంపలగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో అర్హులకు అందించడంలో మహిళలు కీలకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సాధికార మిత్రలను నియమిస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటకృష్ణారావు స్పష్టం చేశారు. గంపలగూడెం వెలుగు కార్యాలయంలో సాధికారి మిత్రలకు శనివారం నిర్వహించిన శిక్షణ తరగతిలో ఆయన మాట్లాడారు.

జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

చిట్టేల(తిరువూరు), న్యూస్‌టుడే: సంస్కృతి పేరు చెప్పి డబ్బులను పందేలుగా కాస్తూ నిర్వహించే కోడిపందేలకు దూరంగా ఉండాలని సీఐ కేవీవీఎన్ సత్యనారాయణ సూచించారు. మండలంలోని చిట్టేలలో శనివారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. కోడిపందేలు, పేకాట వంటివి నిర్వహిస్తుంటే ఠాణాకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలోని నిర్వాహకులు, కత్తులు కట్టేవాళ్లపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టార్-1 ఎస్సై లోవరాజు పాల్గొన్నారు.

మేడూరు(గంపలగూడెం): పండగలంటూ గ్రామాల్లో కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే బాధ్యులపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై పి.శివరామకృష్ణ హెచ్చరించారు. మండలంలోని మేడూరులో కోడిపందేలు, జూదాల నియంత్రణకు ప్రజలకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను వివరించారు. పక్షుల చట్టం మేరకు తీసుకునే చర్యలను పశువైద్యాధికారి జె.మంజీలాల్ వివరించారు. సర్పంచి ఎ.ఏసోబు, ఆర్ఐ కె.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: పర్వదినాల పేరు చెప్పి నిబంధనలకు విరుద్ధంగా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జేవీ రమణ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పేకాట, కోసు శిబిరాలు, కోడి పందేలు నిర్వహించకూడదన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా ఎవరైనా మద్యం తాగి రోడ్లపై తిరగడం గాని, చుట్టుపక్కల వాళ్లకి ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా... కోడి పందేలు నిర్వహించినా నిర్వాహకులు, ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో జూదాలు నిర్వహిస్తుంటే వెంటనే తమకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.



మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేటలో నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై బి.తులసీధర్ తెలిపారు. దీనిలో భాగంగా విస్సన్నపేట ప్రధాన రహదారిలో తాత్కాలిక దుకాణాలను తొలగిస్తున్నామని, మద్యం తాగి వాహనాలు నడిపేవారిని నియంత్రించే దిశగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేమిరెడ్డిపల్లి, కొర్లమండ గ్రామాల్లో కోడి పందేల వల్ల కలిగే దుష్ఫలితాలను అడ్డుకునేందుకు గ్రామస్థులతో అవగాహన సమావేశాలు నిర్వహించామని చెప్పారు. యువత ఆయా గ్రామాల్లో ప్రత్యామ్నాయంగా క్రీడలు ఏర్పాటు చేయటం ద్వారా పండగ వాతావరణం కల్పించుకోవాలని సూచించారు. జూదం, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

'ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలి'

తిరువూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థల్లో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల పోస్టులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులు శనివారం విద్యుత్తు కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక ఏడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏడీఈకి అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎస్.నాగరాజు, కె.సర్వేశ్వరరావు, డి.భిక్షాలు, బి.జీవన్, కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు సాయం


తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక అమ్మా ప్రేమాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, వికలాంగులకు తమవంతు సాయం అందించటానికి స్థానిక రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. విరాళాల రూపంలో సేకరించిన మొత్తానికి మరికొంత తమ పాకెట్ మనీ కలుపుకొని నెలకు సరిపడా బియ్యం, రూ.5 వేల నగదు అందజేశారు. అనంతరం వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఐడియాస్ సేవా సంస్థ కార్యాలయంలో చిన్నారులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఆశ్రమ నిర్వాహకుడు రవిచంద్ర పాల్గొన్నారు.

నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ

కంభంపాడు(ఎ.కొండూరు): వైకాపా పటిష్ఠత కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక సర్పంచి కోట పుల్లారావు ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం ఆయన పలువురు వైకాపా నాయకులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పాలెం ఆంజనేయులు, నాయకులు నరెడ్ల వీరారెడ్డి, బి.గన్యా, కె.చెన్నారావు, ఎం.లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దీపోత్సవం

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెం సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని భక్తులు నిర్వహించిన దీపోత్సవం ఆకట్టుకుంది. శంకరుడు, విష్ణుమూర్తి, శంకుచక్ర నామాల ఆకారంలో ప్రమిదలు ఏర్పాటు చేసి ఒత్తులు వెలిగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు డి.లక్ష్మణరావు, అర్చకులు డి.శ్రీధరాచార్యులు పాల్గొన్నారు.



శంకరుని ఆకారంలో దీపోత్సవం

గ్రామసభలను విజయవంతం చేయాలి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2 నుంచి 10 వరకు జరిగే గ్రామసభలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు, తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి, పీఆర్‌ఏఈ శ్రీనివాసరావు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ★ గ్రామసభల్లో ఎంపీడీవో ఒక బృందానికి, తహసీల్దార్ మరో బృందానికి ప్రాతినిధ్యం వహిస్తారు. జనవరి 2న వల్లంపట్ల, జీళ్లకుంట, 3న పోలిశెట్టిపాడు, మారేపల్లి, 4న గోపాలపురం, కోడూరు, 5న కంభంపాడు, గొల్లమందల, 6న రేపూడి, కుమ్మరికుంట్ల, 8న రేపూడితండా, మాధవరం, 9న రామచంద్రాపురం, చీమలపాడు, 10న కృష్ణారావుపాలెం, ఎ.కొండూరుల్లో నిర్వహిస్తారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మునియ్య

'మారండి.. మంచి పేరు తీసుకురండి'

గంపలగూడెం, న్యూస్‌టుడే: తెదేపా అధికారంలోకి వచ్చి ఇప్పటికే మూడున్నరేళ్లు గడించింది.. ఇంకా ఏడాదిన్నర కాలం ఉంది. ఇప్పటికైనా అధికారులు మార్పు తెచ్చుకుని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయండి. మీ పనితీరుతో ప్రజల్లో ముఖం చూపించలేకపోతున్నాం. వీఆర్వోలు ఖాతరు చేయడం లేదు. ఏడాదిగా రేషన్‌కార్డుల సమస్య పరిష్కరించలేకపోయాం. ఇలాగైతే ఎలా.. మరో నాలుగు రోజుల్లో ఐదో విడత జన్మభూమి గ్రామ సభలు ప్రారంభం కాబోతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు రేషన్ కార్డుల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలి. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 5వ విడత జన్మభూమిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సులో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు వ్యక్తపరిచిన ఆవేదన ఇది. మండలాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాసరావు తన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ జన్మభూమి సభలు విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో రేషన్ కార్డుల సమస్యలు ఈ విడత పూర్తిగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు చొరవ చూపాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటకృష్ణారావు మాట్లాడుతూ అధికారులు సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గ్రామాల్లో తాము స్వేచ్ఛగా తిరగలేక పోతున్నామన్నారు. సొబ్బాల సర్పంచి పంగులూరి రాంబాబు వివిధ శాఖల అధికారుల వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేషన్ కార్డులు ఇవ్వకుండా అధికారులు వస్తే జన్మభూమి గ్రామసభను పూర్తిగా బహిష్కరిస్తామని హెచ్చరించారు. తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఈవోపీఆర్డీ సీహెచ్.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

క్రమశిక్షణ ముఖ్యమే

పెదకొమిర(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెదకొమిర ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై శివరామకృష్ణ విద్యార్థులకు సందేశమందించారు. ప్రతి విద్యార్థి లక్ష్యం ఏర్పరుచుకుని విద్యాభ్యాసం చేస్తే ఉన్నత స్థితికి ఎదుగుతారని సూచించారు. కళాశాలకు కంప్యూటర్ వితరణగా అందించిన దాత కె.కోటేశ్వరరావును సత్కరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.